కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 07 జనవరి 2024 11పేజీలు




## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గంగుల



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతిని కలెక్టర్ కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ .

## కాళేశ్వరం అవకతవకలపై

# న్యాయ విచారణ చేపడుతాం

### - కెసిఆర్‌ను కాపాడేందుకే బిజెపి సిబిఐ ప్లాన్

### - పట్టభద్రుడు ఎమ్మెల్సీ టీజీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**

కాళేశ్వరం అవకతవకలపై న్యాయ విచారణ చేపడుతాం అని,కెసిఆర్ ను కాపాడేందుకు బీజేపీ సీబీఐ విచారణ చేపట్టాలంటోందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలో ప్రజా పాలనను కార్యక్రమాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటివర్తి జీవనరెడ్డి పరిశీలించారు అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం అవకతవకలపై న్యాయ విచారణ చేపడుతామని, కెసిఆర్ ను కాపాడేందుకు బీజేపీ సీబీఐ విచారణ చేపట్టాలంటోందని ధ్వజ మెత్తారు. తుమ్మిడి హెట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం కోసం వచ్చే బడ్జెట్లో ప్రతిపాదనలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లోపాలపై పారదర్శకంగా వాస్తవాలను వెలికితీసేందుకే న్యాయ విచారణ చేపడుతామని ఆయన అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం లో నాణ్యత లోపించి బ్యారేజీ కుంగి పోవడం, కాళేశ్వరం ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నీడబ్ల్యూసీ అనుమతులు లేవని బీఆర్ఎస్ వాళ్లే చెప్పారని ఎమ్మెల్సీ జీవన్రెడ్డి అన్నారు.ప్రాజెక్టు అనుమతులు వరిశీలించి,నిధులు ఇవ్వాల్సి ఉండగా, పూర్తిస్థాయిలో అనుమతులు లేని ప్రాజెక్టుకు నిధులు ఏవిధంగా నమకూర్చారు.. ఆర్థికశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలు (మిగతా 2లో)



## ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక దృష్టి

### - కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పాఠశాలల్లో చదివే ప్రతి ప్రాథమిక విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా పక్కా కార్యాచరణ అమలు చేయాలని, వెనకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ప్రమాణాలు మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఒక మంచి సమాజం, దేశం నిర్మాణం కావాలంటే అందులో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, ఉపాధ్యాయ వృత్తి కేవలం జీవనోపాధి కాదని, దీనిని ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకొని వారి విధులను పూర్తి చిత్తశుద్ధితో నిర్వహించా లని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల గత కొంతకాలంగా ప్రజలలో వచ్చిన విముఖత తొలగించే దిశగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని, దశల వారీగా పాఠశాలల్లో అవసరమైన వసతుల కల్పన చేపడుతున్నామని, ప్రస్తుతం పాఠశాలలకు అత్యవసర పనులు ఏమైనా ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టరేట్ లో అందుబాటులో ఉన్న నిధుల మేరకు మంజూరు (మిగతా 2లో)

## శిలాఫలకాన్ని మరిచిన మంత్రి

### - నియోజకవర్గంలో చర్చనీయాంశంగా శిలాఫలకాల ఆవిష్కరణ అంశం

**సూర్య చిగురుమామిడి / సూర్య కరీంనగర్ ప్రతినిధి**

హుస్నాబాద్ యోజకవర్గంలోని పలు గ్రామాలలో రాష్ట్ర రవాణ, బీసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ మొదటిసారిగా పర్యటన చేస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించాల్సిన శిలాఫలకాలను ఆవిష్కరించకుండా వెళ్లిపోవడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. చిగురుమామిడి మండలంలోని లంబాడిపల్లి, గాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ నూతన భవనాల ప్రారంభోత్సవాలకు ఆయా గ్రామాలకు విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ శిలాఫలకాలను ఆవిష్కరించకుండా వెళ్లడం సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గంలో (మిగతా 2లో)



## సూర్య కథనానికి స్పందన

### - చెట్లను తొలగించిన మున్సిపల్ సిబ్బంది




**సూర్య రాజన్న సిరిసిల్ల.**

మున్సిపల్ కార్యాలయ గోడలపై పిచ్చి చెట్లు పెరుగుతున్నా యని సూర్య దినపత్రిక ప్రచురించిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు శనివారం గోడలపై పెరుగుతున్న చెట్లను మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో తొలగించి శుభ్రం చేశారు .




విలేకరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

పెద్దపల్లి

◆ పెద్దపల్లిటౌన్ ◆ రామగుండం ◆ జూలపల్లి
◆ కమాన్‌పూర్ ◆ 8ఇన్‌క్లైన్‌కాలనీ ◆ పాలకుర్తి
◆ అంతర్గాం ◆ దర్మారం

కరీంనగర్

◆ కరీంనగర్‌టౌన్ ◆ కరీంనగర్ క్రైం ◆ గంగాధర
◆ రామడుగు ◆ సైదాపూర్

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి, 2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

ఆసక్తి గలవారు సంప్రదించగలరు

కరీంనగర్ యూనిట్ కార్యాలయం

రామకృష్ణ కాలనీ, తిమ్మాపూర్ సెల్: 94929 83400

సూర్య

94929 83400

సూర్య దినపత్రికలో క్లాసిఫైడ్స్, అన్ని రకాల ప్రకటనలకు కొరకు సంప్రదించండి...

# కాళేశ్వరం అవకతవకలపై న్యాయ విచారణ చేపడుతాం

(మొదటి పేజి తరువాయి)

ఉన్నాయని, నాలుగేళ్లుగా బీజేపీ నాయకులు చెబుతున్నారని, నాలుగేళ్లుగా ఎప్పుడు చర్యలు చేపట్టలేదని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ పార్టీ పారదర్శకతతో వాస్తవాలను వెలికితీయాలనే భావనతో,న్యాయ విచారణకు ఆదేశిస్తున్న తరుణంలో బిజెపి నాయకులు కాళేశ్వరం పై సీబీఐ విచారణ ఎందుకు చేపట్టడం లేదనడం ఆశ్యర్చం కలుగుతుందన్నారు.రాజకీయంగా ఎటువంటి ఒత్తిళ్లు లేకుండ పారదర్శకత న్యాయ విచారణ చేవడుతామంటే బీజేపీ నాయకులు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారని ప్రశ్నించారు. లిక్కర్ స్కాం విచారణను ప్రజలు గమనించారని,. సిసోడియా నుండి మొదలుకొని అరవింద్ కేజ్రివాల్ను విచారణ చేవడుతున్నారని, ఎమ్మెల్సీ కవిత అంశంలో ఎందుకు నాన్చుతున్నారు అని ఆయన ప్రశ్నించారు. కవితపై అన్ని ఆధారాలున్నాయని బీజేపీ నాయకులే చెబుతున్నారని, కవితపై ఉన్న కేసు విచారణ తొక్కిపెట్టినట్టుగా, కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ తొక్కిపెట్టేందుకు కేసీఆర్ను కాపాడేందుకు సీబీఐ విచారణ చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేస్తోందని ఆరోపించారు.టీఆర్ఎస్ కొమ్ము కాసేందుకు బీజేపీ ఏవిధంగా ప్రయత్నం చేస్తుందో న్యాయ కోవిదులు, మేధావులు,తెలంగాణ సమాజం ప్రజలు గమనించాలని ఎమ్మెల్సీ జీవన్రెడ్డి విజ్ఞప్తి చేశారు. న్యాయ విచారణలో సాంకేతికంగా సలహా, సూచలను పొందటానికి, విచారణలో తోడ్పడటానికి ఏ ఏజన్సీనైనా వినియోగించుకునే అవకాశం ఉంటుందని,సీబీఐ నుండి కూడా సలహాలు, సూచనలు పొందవచ్చనే విషయం బీజేపీ తెలుసుకోవాలన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ పాలనలో చేవట్టిన ప్రాజెక్టుల అన్ని ఇంజినీరింగ్ ప్రొక్యూరింగ్ కన్స్ట్రక్షన్(ఈపీసీ) విధానంలో చేపట్టారు. ఈపీసీ విధానంలో ప్రాజెక్టు నిర్మాణ లోపాలకు ఏజన్సీ పూర్తి బాధ్యత వహిస్తుందని,ఈపీసీ విధానాన్ని వక్కన పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు రూపొందించిన ప్రభుత్వమే నిర్మాణ లోపాలకు బాధ్యత వహించాలని అన్నారు. ప్రాణహిత తుమ్మడిహెట్టి వద్ద మహారాష్ట్ర ప్రభుత్వంతో గతంలోనే ఒప్పందం కుదిరిందని, కేవలం రూ.10వేల కోట్లతో తుమ్మడిహెట్టి వద్ద నుండి ప్రాణహిత ప్రవాహాన్ని మళ్లించి సుందిళ్లకు కలువవచ్చని అన్నారు.ఒకే లిఫ్ట్ ద్వారా ఎల్లంపల్లికి నీరు ఎత్తిపోయవచ్చని, రెండు లిఫ్ట భారం తగ్గిపోతోంది అని అన్నారు. తక్షణమే తుమ్మడి హెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపట్టేందుకు వచ్చే మార్చి బడ్జెట్లో ప్రతిపాదించి, సంవత్సర కాలంలో నిర్మాణం చేపట్టాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు మేకల రమేష్ జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, మండల నాయకులు దివాకర్ రెడ్డి, సింగని రమేష్,బత్తిని భూమయ్య, షంషేర్, మున్ను, ప్రభాకర్, ఆదిరెడ్డి, రాకేష్ నాయక్, షాకీర్,రాజేష్ యాదవ్,యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక దృష్టి

(మొదటి పేజి తరువాయి)

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనుభవం, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే మంచి మౌళిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయని, పాఠశాలలో చదివే విద్యార్థులపై మనం అధిక శ్రద్ధ కనబరుస్తు, తల్లిదండ్రుల విశ్వాసాన్ని గెలుపొందే దిశగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. తరగతి గదిలో వెనకబడిన ప్రతి విద్యార్థిని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా గమనించాలని, సదరు విద్యార్థి ఏ విభాగంలో వెనుకబడి ఉన్నారు, దానిని అధిగమించేందుకు తీసు కోవాల్సిన చర్యలపై దృష్టిసారించాలని, విద్యార్థులు ప్రతిరోజు పాఠశా లకు వచ్చే విధంగా చూడాలని, ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు హాజరై విద్యార్థులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ లకు హాజరయ్యే విధంగా చూడాలని, తరగతి గదిలో విద్యార్థులకు బోధిస్తున్న నూతన విధానాలను వివరిస్తూ తల్లి దండ్రులకు డెమో క్లాస్ నిర్వహించాలని అన్నారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, 10వ తరగతి విద్యార్థులు ప్రతిరోజు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలని, 10 నుంచి 15 మంది విద్యార్థులకు ఒక టీచర్ ను ఇంచార్జీ గా నియమించి వారు పరీక్షకు సన్నద్ధమయ్యే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలలో మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థులతో కాస్త సమయం జిల్లా అధికారులు గడపాలని లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమం చేపట్టామని, జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో బియ్యం నాణ్యత సరిగ్గా లేదని నివేదికలు వస్తున్నాయని, పాఠశాలకు సరఫరా చేసే సన్న బియ్యం తప్పనిసరిగా మధ్యాహ్న భోజనానికి మాత్రమే వినియోగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం కరాటే పోటీలలో రాష్ట్రస్థాయిలో బంగారు పతకం, జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించిన మంథని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదివే ఆదిత్య తేజ అనే విద్యార్థిని కలెక్టర్ ప్రశంసించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా సమగ్ర శిక్ష, జన విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ. ప్రేమ్ కుమార్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభయహస్తం పథకంలో ఆందోళనలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

## - దరఖాస్తు ప్రక్రియలో సందేహాలను నివృత్తి చేయడం ప్రభుత్వ బాధ్యత

## - జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

సూర్య జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ అధ్యక్షతన ఎంపిడివోలతో పలు అభివృద్ధి కార్యక్రమాల, "ప్రజాపాలన"లో ప్రజలకు ఉన్న సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వసంత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన అభయహస్తం కార్యక్రమంలో నెలకొన్న ఆందోళనపై ప్రజలకు స్పష్టత నివ్వాల్సిన అవసరం ఉందని అది ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ప్రజలకు అవసరమైన వసతుల కల్పన, గత ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహణ పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత పదేళ్లుగా ప్రభుత్వం ఆదేశాలతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వాటి ఫలాలను ప్రజలకు అందించడం లో చేసిన సమిష్టి కృషి రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లాకు నెంబర్ వన్ స్థానాన్ని దక్కేలా చేసిందన్నారు. ప్రభుత్వం నిర్వహించిన అనేక కార్యక్రమాలు పల్లెల్లో ప్రజాప్రయోజన కార్యక్రమాలుగా నిలిచాయని, వాటిని అలాగే కొనసాగిస్తూ, మరిన్ని పథకాలను పల్లె ప్రజలకు



చేరావేయాల్సిన అవశ్యకత ప్రభుత్వం పై ఉందన్నారు.ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని కోరారు. తెలంగాణా లో ఏర్పడ్డ నూతన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా నిర్వహిస్తున్న అభయహస్తం కార్యక్రమంను స్వాగతిస్తున్నామన్నారు. కేవలం దరఖాస్తు లకే ప్రక్రియ పరిమితం చేయకుండా, చివరి లబ్ధిదారుల వరకు పథకం అందేలా చూడాలసిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ఈ పథకం ఉద్దేశ్యం మంచిదే అయినప్పటికి క్షేత్ర స్థాయిలో ప్రజల్లో కొంత ఆందోళన నెలకొందన్నారు. అభయహస్తం పథకం లో ఉన్న అంశాల అమలుకు వినియోగిస్తున్న దరఖాస్తు ఫారమ్ లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతా నెంబర్ అడగక పోవడం పై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, దీన్ని నిలువరించేందుకు, ప్రజల్లో నెలకొన్న ఆందోళన, సందేహాల నివృత్తి కొరకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలనీ విజ్ఞప్తి చేశారు. అకౌంట్ నెంబర్ లేకపోవడంతో లబ్ది దళారుల చేతిలోకి వెళ్లే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తగు చర్యలు చేపట్టేలా చూస్తామన్నారు. రేషన్ కార్డు లేని వారికి దరఖాస్తు ఫారం లో నెంబర్ నమోదు చేసే అవకాశం లేదని, ఈ అంశం పై కూడా ప్రభుత్వం నుండి స్పష్టత ఇవ్వాలని కోరారు. రైతు బంధు వస్తున్న రైతులకు దరఖాస్తు అవసరమా లేదా అనే విషయాన్నీ కూడా ప్రభుత్వం ప్రకటించాలన్నారు. కౌలు రైతుల గుర్తింపు మార్గదర్శకాలు, తెల్ల రేషన్ కార్డుల దరఖాస్తు, లబ్ధిదారుల బ్యాంకు ఖాతా తదితర సంక్షేమ పథకాల లబ్ది మార్గదర్శకాలు వెలువరించి ప్రజల్లో నెలకొన్న సందేహాలు నివృత్తి అయ్యేలా చూడాలని ప్రభుత్వంకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. త్వరితగతిన ప్రభుత్వం స్పంది ంచాలని కోరారు. ఈ సమావేశం లో జిల్లా లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ దివాకర, జిల్లా పరిషత్ సీఈవో రఘువరన్, DRDA PD నరేష్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజం, మండల పరిషత్ అభివృద్ధి ఆధికారులు పాల్గొన్నారు.

# శిలాఫలకాన్ని మరిచిన మంత్రి

సూర్య చిగురుమామిడి./సూర్య కరీంనగర్ ప్రతినిధి

మొట్టమొదటిసారిగా పర్యటన చేస్తున్న నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శిలాఫలకాలను ప్రారంభిం చకుండా వెళ్లిపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి సమయం వెచ్చించకపోవడం, పలు సమస్యల గురించి చర్చించకపోవడంతో భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. స్థానికంగా ఉన్న నాయకుల మధ్య వివాదాలు కారణమా,లేక అధికారుల అలసత్వమా తెలియడంలేదని పలువురు చర్చించుకుంటున్నారు

# ప్రజా పాలన కార్యక్రమానికి అద్భుత స్పందన

## - దేవసేన

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



గ్యారెంటీ పథకాలను అర్హులందరికీ అమలు చేసేందుకు ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ కోసం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి అద్భుత స్పందన వచ్చిందని ప్రజా పాలన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి శ్రీదేవసేన అన్నారు. శనివారం ఎలిగేడు మండలంలోని లాలపల్లి గ్రామంలో చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమా నికి విచ్చేసిన ప్రజా పాలన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి శ్రీదేవసేన ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ ఘన స్వాగతం పలికారు. ప్రజా పాలన కార్యక్రమానికి దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చిన దరఖాస్తుదారు లతో ప్రజా పాలన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి ముచ్చటించి వారు దరఖాస్తు చేసుకున్న పథకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించేందుకు పెద్దపల్లి జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందని, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా రెండున్నర సంవత్సరాల పాటు తాను పనిచేయడం తన కెరియర్లో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, పెద్దపల్లి జిల్లా ప్రజల నుంచి అద్భుతమైన ప్రేమ, సహకారం తనకు లభించాయని ఆమె గతంలో కలెక్టర్ గా చేసినప్పటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రజలకు అందజేసే దిశగా దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపల్ వార్డులలో సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిందని, ప్రజా పాలన కార్యక్రమానికి ప్రజల నుంచి అద్భుత స్పందన లభించిందని, గ్యారంటీ పథకాలపై మంచి అవగాహనతో ప్రజలు వారికి అవసరమైన పథకాలకు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ప్రజలకు పథకాలను అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగమే గ్రామాల్లో ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తుల స్వీకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ మూజమిల్ ఖాన్ అన్నారు . ప్రజా పాలన కార్యక్రమంలో సమర్పించిన దరఖాస్తులలో ప్రతి పథకానికి సంబంధించి నిర్దిష్ట మార్గదర్శకాలు ప్రకారం అర్హులకు అమలు చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్సరా లలో ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, దశల వారీగా అర్హులకు లబ్ధి చేకూరుతుందని, ముందు వరుసలో అత్యంత నిరుపేదలకు ఇండ్ల మంజూరు ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, సింగిల్ విండో చైర్మన్, జడ్పీటిసి, ఎంపిటిసి, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఎన్.శిరీష, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య తంగళ్లపల్లి



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. స్వామివారి కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలు ఆయు రారోగ్యాలతో, సిరిసంపదలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పూర్మాని మంజుల రామలింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్, ఉప సర్పంచ్ పెద్దూరు తిరుపతి, కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్,గడ్డం మధుకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ఫ్లెక్సీలను చింపిన వారిపై చర్యలు తీసుకోండి

## - పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ఏర్పాటుచేసిన ప్రజా పాలన ఫ్లెక్సీ బ్యానర్ల ను చించివేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తూ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ ఆధ్వర్యంలో నేడు కరీంనగర్ టౌన్ ఏసిపికి అందజేయడం జరిగింది. ఈ మేరకు కరీంనగర్ టౌన్ ఏసిపికి రాసిన లేఖలో కాంగ్రెస్ ప్రభుత్వ 6 గ్యారంటీల ప్రజా పాలన కార్యక్రమం డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు నగరంలోని 60 డివిజన్లలో నడుస్తున్న ప్రజాపాలన కార్యక్రమాలలో ప్రభుత్వం కట్టిన మరియు కాంగ్రెస్ నాయకులు కట్టిన ఫ్లెక్సీలను కొందరు దుండగులు రాత్రి వేలల్లో చింపి



వేస్తున్నారు. ఇందులో బీ.ఆర్.ఎస్ పార్టీ పెద్ద ప్రజా ప్రతినిధుల, కార్పోరేటర్ల హస్తం ఉన్నది. ముందుగా 30వ డివిజన్ కాపువాడలో చింపివేయడం జరిగింది తురువాత 5, 6, 14, 23, 27, 45, డివిజన్లలో ఫ్లెక్సీలను చింపి వేయడం జరిగినది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో వాగ్ధానం చేసిన 6 గ్యారంటీల స్కీంలతో ప్రజలకు మంచి జరుగాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండే విధముగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చింపడం మాయం చేయడం చాలా దారుణం ఇలాంటి వారిని గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ మైనార్టి సెల్ పక్షాణ కోరడం జరిగింది. ఈ లేఖను అందజేసిన వారిలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండి లయీాక్, కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, కరీంనగర్ టౌన్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ లైక్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం డి కలీం, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమ య్యాయి. వేడుకలలో భాగంగా శనివారం ఉదయం ఆలయ ఆవరణలో గణపతి పూజ, ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించగా, గణపతి, సుబ్రహ్మణ్య ,అయ్యప్ప స్వామి, శ్రీదేవి- భూదేవి విగ్రహాలను కోటిలింగాల లో గంగానది వద్ద పవిత్ర ఫల పంచామృతాలతో ఆరట్టు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని వెంకటేశ్వర మణికంఠ ఆలయం తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా శనివారం సాయంత్రం శోభాయాత్ర నిర్వహించబడునని, ఆదివారం ఉదయం గణపతి హెూమం మూల విరాట్ కు అభిషేకం సాయంత్రం శ్రీ వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించబడునని పేర్కొన్నారు.వార్షికోత్సవ వేడుకలకు అయ్యప్ప స్వాములు, భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అర్చకులు చరణ్, ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, గౌరవాధ్యక్షుడు గొల్లపల్లి శ్రావణ్ కుమార్ ,కమిటీ సభ్యులు బొడిగె వెంకన్న, ఉసికె రాజశేఖర్ రెడ్డి ,దండే సత్యానందం, పోరండ్ల భాస్కర్, పోతురాజు, మేడి మల్లేశం ,ఎన్నం మునిందర్, పిట్టల సత్యం, పిట్టల మల్లేశం, సాయి చందు, సురేష్ బుర్ర కృష్ణ ,కనకం సాగర్ ఉలుగొత్తుల రవి, మధుకర్ ,కొత్తూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నోలో ముందస్తు సంక్రాంతి వేడుకలు,

**సూర్య,కరీంనగర్ రూరల్**

స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో శనివారం ముందస్తు మకరసంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి హాజరై శ్రీ మహాగణపతి, శ్రీ గౌరీమాత విగ్రహానికి జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పల్లెలో చాలా గొప్పగా సంస్కృతి సాంప్రదాయాలను దృష్టిలో పెట్టుకొని వైభవోపేతంగా ఆకాశమే హద్దుగా అన్నట్టుగా సోదరభావంతో ప్రేమ ఆప్యాయతలతో చాలా ఉత్సాహంగా జరుపుకుంటారని తెలిపారు. విదేశాలలో సైతం ఈ పండుగకు చాలా ప్రాచుర్యం ఉన్నదని, మన దేశంలో అవలంభించే పండుగ విధివిదానాలను ఎటువంటి లోటులేకుండా అమలు పర్చి పండుగ వైభవాన్ని ఘనంగా నిర్వర్తిస్తారని చెప్పారు.వేడుకలలో భాగంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి కొత్తకొండ జాతర, మకర జ్యోతి దర్శనం, బొమ్మలు, పిండివంటలు, శ్రీగోదాదేవి కళ్యాణం, రైతు, పంట పొలాలు, సోదిచెప్పడం, పిట్టలదొర విన్యాసాలు, బొమ్మల కొలువు, బసవన్న చేష్టలు, కోడిపందెం చాలా అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విజయవంతంగా ముగిసిన ప్రజా పాలన కార్యక్రమం

**- మేయర్ యాదగిరి సునీల్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం లో అభయహస్తం ఆరు గ్యారెంటీలకు ప్రజలు సంక్షేమ పథకాలకు ప్రజలకు అందేలా మా పాలకవర్గం కృషి చేస్తుందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం శనివారం రోజు వియవంతంగా ముగిసింది. చివరి రోజు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మేయర్ యాదగిరి సునీల్ రావు 14,47 డివిజన్ లలో పర్యటించి... ప్రజా పాలనలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రలువురి నుండి ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... జనవరి 28 న ప్రారంభం అయిన ప్రజా పాలన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిందన్నారు. నగర వ్యాప్తంగా 60 డివిజన్ లలో 8 రోజుల పాటు ప్రజా పాలన కార్యక్రమం లో ప్రభుత్వం ఇచ్చే అభయహస్తం ఆరు గ్యారెంటీల పథకాలకు ప్రజలు దరఖాస్తులు చేసి.... నగరపాలక సంస్థ సిబ్బంది కి కార్పొరేటర్ల ఆద్వర్యంలో అందించినట్లు తెలిపారు. 8 రోజుల్లో దాదాపు 90 వేల ధరఖాస్తులు వచ్చాయని... వాటిని నేటి నుండి ఆన్ లైన్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను తప్పకుండ నెరవేర్చాలని.... ధరఖాస్తులు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పథకాల అమలులో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే తప్పకుండ ప్రజాల పక్షాణ ఉండి వాటిని నెరవేర్చేలా చర్యలు తీస్కుంటామన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు దిండిగాల మహేష్, షర్ఫొద్దిన్, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల బాగు కోసమే ప్రజా పాలన

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ప్రజల బాగు కోసమే, ప్రయోజనాల కోసమే ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిందని, ప్రజలు భారీ సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత అన్నారు. శనివారం మాట్లాడుతూ హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రజల నుండి ప్రజా పాలన కోసం అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకోవడమే కాంగ్రెస్ పార్టీ పరిపాలన పట్ల ప్రజలకు ఉన్న నమ్మకం తెలియజేస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో మంచి పరిపాలన వస్తుందని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రణవ్ బాబు నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతాయని ఆమె అన్నారు.

# మంత్రిని కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

**సూర్య, శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను శనివారం చిగురుమామిడిలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు పలువురు సీనియర్ నాయకులు ఉన్నారు.

# వైన్స్ నిర్మాణం ఆపాలని నగరపాలక సంస్థ కరీంనగర్ డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరంలోని 23వడివిజన్ ఆదర్శ నగర్ వద్ద వైన్స్ నిర్మాణం ఆపాలని టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కరీంనగర్ డిప్యూటీ కమిషనర్ స్వరూప రాణికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 23వ డివిజన్ ఆదర్శనగర్ బోర్డ్ చౌరస్తా వద్ద నిర్మించిన, కొత్తగా నిర్మిస్తున్న మరొక్క వైన్స్ అక్రమ నిర్మాణాలను చేస్తున్నారు. ఇట్టి 2 నిర్మాణానాలు జనావాసాల మధ్య, హాస్పిటల్స్, శివాలయం గుడి సీతారాముఆంజనేయ టెంపుల్ దగ్గర ఉన్నది. కావున ఇవి నిర్మించిన నిర్మిస్తున్న రెండు వైన్స్ అక్రమ నిర్మాణాలను యుద్ధ ప్రతిపాదికన కూల్చివేయాలని మనవి చేశారు. యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కరీంనగర్ మహమ్మద్ అమీర్, కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ పై బిజెపి, కాంగ్రెస్ రెండు పార్టీల దుష్ప్రచారం

**- బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మాజీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ మీద బిజెపి, కాంగ్రెస్ రెండు పార్టీలు కూడ సోషల్ మీడియా ద్వారా అసత్యాలను ప్రచారం చేసి తద్వారా రాజకీయ లబ్ది పొందాలనేటువంటి ఆలోచన చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. దానిలో భాగమే ఈరోజు కొందరు సోషల్ మీడియాను వేదికగా చేసుకొని బోయినపల్లి వినోద్ కుమార్ అన్న కూతురుకు విద్యుత్ శాఖలో ఉద్యోగం ఇప్పించుకుని ఇంట్లో ఉంచి జీతం ఇప్పిస్తున్నారు అని దుష్ప్రచారాన్ని చేస్తున్నారు. కానీ వాస్తవానికి బోయినపల్లి వినోద్ కుమార్ కి అన్న ఎవరూ లేరు. వారు చెబుతున్నటువంటి పేరు వీరి దగ్గర బంధువులలో కూడ ఎవరూ లేరు బీజేపీ, కాంగ్రెస్ వారు పప్పులో కాలేసినట్టుగా సత్యాలు తెలుసుకోకుండా బిజెపి, కాంగ్రెస్ ఈ రెండు పార్టీలు అసత్యాలను ప్రచారం చేయడంలో పోటీపడి ఎవడో తెలివి తక్కువ వాడు పెట్టిన సోషల్ మీడియా పోస్టును పదేపదే వైరల్ చేస్తూ ప్రజలలో ఈ రెండు పార్టీ నాయకులే అబాసుపాలు అవుతున్నారని అన్నారు.



# మాజీ ఎంపీ పై దుష్ప్రచారం చేస్తున్న బీజేపి నాయకులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ పై సోషల్ మీడియా వేదికగా బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలపై 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు పొన్నం అనిల్ కుమార్ గౌడ్ అధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ యూత్ నగర అధ్యక్షుడు దీకొండ కులదీప్ వర్మ, మైనారిటీ అధ్యక్షులు మీర్ శౌకత్ ఆలి, రాష్ట్ర నాయకులు దూలం సంపత్, యూత్ నగర ప్రధాన కార్యదర్శి బొనకుర్తి సాయి కృష్ణ , నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, మైనారిటీ యూత్ అధ్యక్షులు నవాజ్ హుస్సేన్, మైనారిటీ ప్రధాన కార్యదర్శి వాజిద్, దీకొండ సందీప్ వర్మ, బుర్ర ప్రణయ్ గౌడ్ , సాకేత్, సాయి రాయల్స్, ప్రజ్యోత్ , దీపక్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ఫ్లెక్సీ చించివేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరు గ్యారంటీ పథకాలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతల శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ఫ్లెక్సీ మర్రిచెట్టు వీధిలో ఏర్పాటు చేశామని, గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారని పేర్కొన్నారు. ఫ్లెక్సీ చింపివేతపై పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశామని తెలిపారు.



# ఫిర్యాదులపై జాప్యం చేయకుండా పనిచేయండి

## - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ - సారంగాపూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పోలీస్ స్టేషన్ కి వచ్చి బాధితులు చేసే ఫిర్యాదులపై అధికారులు అలసత్వం ప్రదర్శించకుండా తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన సారంగాపూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్ హెచ్ వో, రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు. 5%వా% అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది



సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని , సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని ఆదేశించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. ఎస్పీ వెంట రూరల్ సి.ఐ ఆరిఫ్ అలీ ఖాన్, ఎస్సై తిరుపతి , సిబ్బంది పాల్గొన్నారు.




## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలలోని ఉప్పుమడుగు, ఇటిక్యాల మైదాపూర్ వడ్డే లింగాపూర్ గ్రామాల్లో పలువురి కుటుంబాలను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు.రాయికల్ మండల మాజీ ఎంపీపీ ఇటిక్యాల గ్రామానికి చెందిన కాటిపెల్లి గంగారెడ్డి,మాజీ పాక్స్ చైర్మన్ నారాయణ రెడ్డి తల్లి అనారోగ్యం తో మరణించగా, అలాగే గ్రామ ఉప సర్పంచ్ కదర్ల శేకర్ వదిన కదార్ల సుజాత అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించారు. ఉప్పు మడుగు గ్రామానికి చెందిన కొనమల్ల గంగారాం (అర్ టి సి రిటైర్డ్ ఉద్యోగి) భార్య గుండెపోటు తో మరణించగా,అలాగే మహితా పూర్ గ్రామ బి అర్ ఎస్ కార్యకర్త ఇక్రమొద్దిన్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,పార్టీ పరంగా అండగా ఉంటామని దైర్యం చెప్పారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్. వీరి వెంట మున్సిపల్ చైర్మెన్ మోర హను మండ్లు, మండల పార్టీ అధ్యక్షులు కొల శ్రీనివాస్,సర్పంచ్లు అజారొద్దిన్, ముత్తన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే రాజీ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తలారిరాజేష్,ఎంపీటీసి నాగరాజు,గ్రామ శాక అధ్యక్షులు అమర్,నాయకులు బాబా,సురేందర్ నాయక్,అనుమల్ల శ్రీదర్ గంప ఆనందం,పురాణం రాములు,ఎండీ ఫరీద్ కసీం బాబు,బాలయ్య, తిరుపతి రావు,గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్,నాయకులు బిక్షపతి ఉన్నారు.

## అదనపు కలెక్టర్ కు అయోధ్య అక్షింతలు అందజేత

**సూర్య జగిత్యాల**



శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ దేశవ్యాప్తంగా జన సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతతో పాటు పలువురు అధికారులకు రాములవారి అక్షింతలు అందజేశారు.అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ దేశవ్యాప్తంగా జన సంపర్క అభియాన్ పేరిట కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. అయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షింతలను దేశంలోని ఇంటింటికీ చేర్చేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం జిల్లా కేంద్రంలో గత ఒకటవ తేది నుంచి ప్రారంభించి, ఈ నెల 15 వరకు ఇంటింటికీ అక్షింతలు అందజేసే కార్యక్రమం చేపట్టారు. అక్షింతలు అందజేస్తూ, 22న అయోధ్యలో శ్రీ రామచంద్రుడి విగ్రహప్రతిష్ట, ఆ రోజున ఇంటింటా దీపాలు వెలిగింత, ప్రత్యక్ష ప్రసార వీక్షణం తదితర అంశాలపై వివరిస్తున్నారు. ఈమేరకు శనివారం జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో డా.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అక్షింతలకు పూజలు నిర్వహించిన అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతతో పాటుగా ఎస్ సి కార్పొరేషన్ ఈడి కుందారపు లక్ష్మినారాయణ, జడ్పీ సిఈఓ రఘువరన్ దంపతులకు, ధరూర్ గ్రామంలో న్యాయవాది అశోక్ తదితరులకు అక్షింతలు అందజేశారు. అక్షింతల పంపిణీ కార్యక్రమం ప్రతినిధులు డా.భీమనాతిని శంకర్, జిడిగె పురుషోత్తం, న్యాయవాది ఎస్ పి సుబ్రహ్మణ్యం, అశోక్ రావు, సిరిసిల్ల శ్రీనివాస్, సంపూర్ణ చారి, తౌటు రాంచంద్రం లు ఉన్నారు. అక్షింతలు అందజేసే కార్యక్రమం, 22న ఇంటింటా చేయాల్సిన కార్యక్రమం గురించి వారికి వివరించారు. ఈ నెల 15 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. రాముడి అక్షింతలతో పాటు చిత్రపటం, మందిరం నమూనా కరపత్రాన్ని ఇంటింటికీ అందిస్తున్నట్లు వివరించారు.

## కోరుట్ల అభివృద్ధికి అధికారులు సహకారం అందించాలి

### - సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుజువ్వాడి కృష్ణారావు

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల అభివృద్ధికి అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు అన్నారు శనివారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని 32వ వార్డులో జరిగినటువంటి సభలో పాల్గొన్న కృష్ణారావు మాట్లాడుచు గతంలో జువాడి రత్నాకర్ రావు హయాంలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు కాకుండా ఇన్ని సంవత్సరాలు గాఎన్నికైన నాయకులు ప్రభుత్వం ఏమాత్రం కోరుట్ల ను పట్టించుకోలేదని కానీ ఇకముందు అలా కుదరదని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిందని ఇకనుండి అభివృద్ధి పరుగు ఎత్తుతుందని ఇందుకు అధికారులు పూర్తిగా సహకరించాలని జువ్వ డి కృష్ణారావు కోరారు .ఈ కార్యక్రమంలో కృష్ణారావుతో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నయీమ్, వసీం ,మే కల నర్సయ్య, రి యాజ్ సంఘ లింగం, మహేందర్ రెడ్డి, అందె మారుతీ, అంజిరెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్స్ సమాజ మార్గదర్శకులు

### -జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్.

**సూర్య జగిత్యాల టౌన్**



సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్లు సమాజానికి మార్గదర్శకులని జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. శనివారం జడ్పీ చైర్మన్ క్యాంప్ కార్యాలయములో తెలంగాణ పెన్షనర్స్ అస్సోసియేషన్,తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ల జిల్లా ప్రతినిధులు ఆ సంఘాల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జేడ్పీ చైర్మన్ దావ వసంత ను కలిసి పుష్పగుచ్ఛంలు అందించి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ వయోవృద్ధులకు, పదవీ విరమణ చెందిన ప్రభుత్వ పెన్షనర్ల కు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంరక్షణ చట్టం మేరకు అందిస్తున్న సేవలను, తల్లిదండ్రుల ఫిర్యాదుల మేరకు నిరాదరణకు గురిచేస్తున్న పిల్లలకు వారి కార్యాలయంలో కౌన్సెలింగ్ చేస్తూ తిరిగి తమ తల్లిదండ్రులను ఆ పిల్లలు అక్కున చేర్చుకోవడాన్ని ,అనాథ వృద్ధులను అనాథ ఆశ్రమాల్లో చేర్పించడం వంటి కార్యక్రమాలను అభినందించారు. పెన్షనర్స్ కు సైతం వారి సమస్యల పరిష్కారానికి తోడ్పాటునివ్వడం ఆదర్శనీయమన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ అస్సోసియేషన్,తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎండి.యాకూబ్ మున్సిపల్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,కోశాధికారి వెలుముల ప్రకాష్,సీనియర్ సిటీజేన్స్ పట్టణ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది పి.సతీష్ రాజు, ఉపాధ్యక్షుడు ఎం.డి.ఎ క్బాల్ కోశాధికారి సింగం గంగాధర్, హన్మాండ్లు, గంగారాం, పుత్రయ్య, సురేందర్, పెన్షనర్స్,సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు, పాల్గొన్నారు.

## మమ్మల్ని, మా కుటుంబాలని ఆదుకోండి

**సూర్య, మెట్ పల్లి టౌన్**

మమ్మల్ని, మా కుటుంబాలని ఆదుకోవాలని నవ యువ తెలంగాణ డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల అందరూ కలిసి శనివారం బస్సులలో,బస్టాండ్ లలో భిక్షాటన చేశారు. ఈ కార్యక్రమాన్ని డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శివలాల్ నాయక్ మరియు జనరల్ సెక్రెటరీ రంగు సంపత్ ఆధ్వర్యంలో మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల ఆటో డ్రైవర్ల అందరూ కలిసి భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివలాల్ నాయక్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ద్వారా ఆటో, టాటా మ్యాజిక్, ట్రాలీ బండ్ల, డ్రైవర్ల బతుకులు దీనమై అయి పోయినాయి అని అవేదన వ్యక్తం చేశారు.ఆటోలలో ఎక్కేవారు లేకపోవడం వలన కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉంది అని వేడుకున్నారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మా బాధలను అర్థం చేసుకొని సీఎం రేవంత్ రెడ్డి మాయందు దయ ఉంచి మాకు ఆర్థిక లబ్ధి పొంది పథకం చేపట్టాలని కోరారు. మా కుటుంబాలకి నెలనెలా లబ్ది వచ్చేలా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ యమ గణేష్, రామయ్య, గంగాధర్, శంకర్, గట్టయ్య, నవాబ్, నరసయ్య, రవి, గంగాధర్, గణేష్, సంతోష్, రాజు, వసంతకుమార్, నరసయ్య, గంగాధర్, పాషా, షఫీ, లక్ష్మణ్, మొగిలినరేందర్, ఐలయ్య, బుచ్చయ్య తదితర కార్మిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## గడపగడపకు శ్రీరాముని అక్షింతలు

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణంలోని 11 వ వార్డులో గడపగడపకు శ్రీరాముని అక్షింతలను బిజెపి జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి కస్తూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో రుద్ర శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ ప్రముక గట్ల శివకుమార్, కోరుట్ల పట్టణ బిజెపి అధ్యక్షుడు బింగి వెంకటేష్,ఆకుల రంజిత్,చింతకుంట శ్రీనివాస్,సాదుల సుదర్శన్,మంగలి భూమయ్య, హనుమండ్ల అశోక్,రవి విహేచ్పి,బజరంగ్దళ్,బీజేవైఎం,ఆర్ఎస్ఎస్,బిజెపి నాయకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అయోధ్య శ్రీ రామ మందిరం ప్రతిష్టపన కార్యక్రమంలో భాగంగా రామమందిరం ట్రస్ట్ ద్వారా తలపట్టిన అత్యంత పవిత్రమైన శ్రీ రాములవారి అక్షింతలు ప్రతి ఇంటికి చేరావేయా లనే సంకల్పంతో కోరుట్ల మున్సిపల్ పరిధిలోని 29వ వార్డ్ లో శుక్రవారం ఉదయం 10గం.లకు మహాదేవ స్వామి దేవాలయ కమాన్ మార్కెట్ వద్ద బజరంగ్ దళ్ జిల్లా మీడియా ఇంచార్జ్ చందు రాచకొండ ఆధ్వర్యంలో పూజారి సేనాపతి కృష్ణ చంద్ర పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం ఇంటింటికి వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ యాటం పద్మ కరుణాకర్,తోట రాజేశం,గుర్రాల ప్రవీణ్,బండి మహాదేవ్,కట్కం రాజేంద్రప్రసాద్, నారాయణ రెడ్డి,సంగ కిషోర్,ఇందూరి శ్రీను,విజయ్, ప్రవీణ్, గౌతమ్ ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

**సూర్య,కోరుట్ల టౌన్**

కోరుట్ల మున్సిపల్ పరిధిలోని 25వ వార్డులో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కలాల సాయిచంద్ ఆధ్వర్యంలో గడప గడపకు అయోధ్య శ్రీరాములవారి అక్షింతలు కార్యక్రమం కోరుట్ల శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వార్డు ప్రజలకు వితరణ చేయడం జరిగినది.కావున ఇట్టి కార్యక్రమంలో %=ూా, ఎనూ%, బజరంగ్ దళ్, బీజేపీ, %దీజీవీ%, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు, మహిళలు, శ్రీరామ భక్తులు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రజా పాలన సభలకు భారీ స్పందన..!!

**- కొత్త పథకాల అమలుపై లబ్ధిదారుల ఆత్రుత.. - ఆరు గ్యారంటీ లపైనే ఆశలు.. - శనివారంతో ముగిసిన ప్రజాపాలన..**



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభలకు ప్రజల నుండి భారీ స్పందన లభించింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పినట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కార్యాచరణలో భాగంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించింది. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచిన 6 గ్యారంటీల అమలు లక్ష్యంగా నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం గత నెల 28 న ప్రారంభించి జనవరి 6 వరకు క్షేత్రస్థాయిలో గ్రామ సభలు ఏర్పాటు చేసి వార్డు స్థాయిలో ధ్రువీకరణ పత్రాలను స్వీకరించిన విషయం తెలిసిందే. అందుకుగాను మండల స్థాయిలో అధికార బృందాలను నియమించి జనాభా ప్రాతిపదికన గ్రామాల్లో కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తు ఫారం లను ముద్రించి లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేశారు.

**జిల్లాలో ఒక లక్ష 75 వేల పైచిలుకు దరఖాస్తులు.**

పెద్దపల్లి జిల్లాలో 266 గ్రామపంచాయతీలు, నాలుగు పురపాలకాలలో సుమారు 45 అధికార బృందాలను ఏర్పాటు చేసి. 380 గ్రామసభలను నిర్వహించారు. 1880 కౌంటర్ కేంద్రాలను ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారుల నుండి సుమారు ఒక లక్ష 75 వేల పైచిలుకు దరఖాస్తులను స్వీకరించినట్లు సమాచారం.

**పథకాల అమలుపై పేదల ఆత్రుత.**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే 6 గ్యారంటీల కోసం దరఖాస్తు చేసుకుని కోటి ఆశలతో పేదలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే హామీ ఇచ్చిన మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు రవాణా వసతి కల్పించింది. అదేవిధంగా చేయూత పథకంలో భాగంగా ఆరోగ్యశ్రీ వైద్యాన్ని రూ 10 లక్షల వరకు పెంచి నమ్మకాన్ని కలిగించింది. అదేవిధంగా వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేయడంతో ప్రజలు దరఖాస్తులు చేసుకొని వాటిపై కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు.

**ఆన్ లైన్ లో దరఖాస్తుల నమోదు.**

ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తు సమాచారాన్ని అత్యంత జాగ్రత్తగా ఆన్ లైన్ లో డేటా ఎంట్రీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా దరఖాస్తుల లోని అన్ని అంశాలను నమోదు చేస్తున్నామని, ఈ నెల 17 వరకు పూర్తిస్థాయిలో నమోదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 12వేల పైచిలుకు లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.




## మహిళల కోసం మహాలక్ష్మి పథకం

**-80 మందికి కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మహిళల కోసం మహాలక్ష్మి పథకం అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి మండల పరిషత్ ఆవరణలోని జిల్లా సమైక్య సమావేశ మందిరంలో 80 మంది కి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 80 లక్షల 34 వేల 309 రూ. విలువ గల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పాలన ద్వారా సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు నేరుగా తీసుకుంటున్నామని, ప్రజలు మీ సేవ చుట్టూ తిరగాల్సిన పనిలేదని అన్నారు. ఆరుగారెంటీ పథకాలు సీఎం రేవంత్ రెడ్డి చొరవతో పక్కాగా అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ్మూర్తి తహసిల్దార్ రాజకుమార్, ఎంపీడీవో రాజు, ఆర్ ఐ లు నవీన్ రావు, సతీష్ సర్పంచులు ,ఎంపీటీసీలు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఖని' లో రాముడి పూజిత అక్షింతలకు ఊరేగింపు

**-ముఖ్య అతిథులుగా హాజరైన అంజనిపుత్ర ఎస్టేట్స్ చైర్మన్ శ్రీధర్, ఎండి పిల్లి రవి**

**సూర్య-గోదావరిఖని**



అయోధ్య రాముడి పూజిత అక్షింతలకు పట్టణంలోని హనుమాన్ నగర్, గాంధీ నగర్, విద్యానగర్, సూర్యనగర్, వినోభ నగర్, లెనిన్ నగర్ ప్రాంతాల్లో ఊరేగింపు నిర్వహించారు. గాంధీ నగర్ మండల సంయోజక్ మచ్చ విశ్వాస్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు వేదపండితులు గోవర్ధనగిరి మధుసూదనాచారి ఆలయంలో ప్రత్యేక పూజలు పూజలు చేశారు. అనంతరం అతిథులు శ్రీరాముని రథం ఎదుట అక్షింతలతో పాటు కలశాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా హనుమాన్ నగర్ లోని ఆంజనేయస్వామి దేవాలయం వరకు వాటిని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా విశ్వాస్ మాట్లాడుతూ సోమవారం నాడు అయోధ్య రాముడి పూజిత అక్షింతలను అయోధ్య శ్రీరామ మందిర ప్రతిష్ట ఉత్సవ కమిటీ సభ్యులు ఇంటింటికీ వెళ్లి శ్రీరాముడి ఫోటో, అక్షింతలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇంట్లో దీపాలు వెలిగించి, అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను దేవుని వద్ద ఉంచి, కుటుంబసభ్యులపై చల్లాలని సూచించారు. ఊరేగింపు సందర్భంగా అకాడ వస్తాద్ మచ్చ శంకర్ చేసిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇంకా ఈ కార్యక్రమంలో అంజనిపుత్ర ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండి పిల్లి రవి, గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్, ప్రధాన కార్యదర్శి పి.శ్యాంసుందర్, సీనియర్ జర్నలిస్ట్ జీవన్ బాబు నిట్టూరి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు బైరం సతీష్, ప్రధాన కార్యదర్శి మామిడి సత్యం, గడ్డం శ్యామ్, బిజెపి దాని అనుబంధ సంఘాల నాయకులు సంధ్యారాణి, అయోధ్య రవి, పైడిపల్లి రామ్మూర్తి, కొండపర్తి లింగయ్య, రూపేంద్రమ్, కోమల మహేష్ వెంకన్న, రమేష్ శ్రీనివాస్, రఘు, ప్రశాంత్, అజయ్, రమ్య యాదవ్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి.... భద్రత తో లక్ష్యాలను అధిగమించాలి

**-ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని ఆర్జీ -3 జీఎం నరేంద్ర సుధాకర రావు అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో శనివారం బీఈఎంఎల్ కంపెనీ చెందిన 60 టన్నుల సామర్థ్యం గల రూ.2 కోట్ల 80 లక్షల విలువ చేసే 05 నూతన డంపర్ యంత్రాలను, 40 లక్షల విలువ చేసే నూతన ఒక డీజిల్ బోజర్ ను ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయుట కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ డైరెక్టర్లకు, సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని భద్రత తో కూడిన ఉత్పత్తి నీ అందరమూ కలిసికట్టుగా పనిచేసి సాధించుకోవాలని, యంత్రము లో ఏవైతే రక్షణ పరికరాలు అమర్చి ఉన్నాయో వాటిని అవసరం వచ్చినప్పుడు తూచా తప్పక ఉపయోగించి ప్రమాదాలు జరుగకుండా భద్రత తో పనిచేయాలని యంత్రంలో చిన్న మరమ్మతు పని ఉన్నా త్వరగా రిపేర్ చేయించుకోవాలని, భద్రత, జాగ్రత్త చర్యలను తూచా తప్పక పాటించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ సింగరేణి లోనే ఓసీపీ-1 ప్రాజెక్ట్ ముందు ఉంటుందని, మున్ముందు కూడా ఇలాగే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పాలపర్తి ఎలీషా, ప్రాజెక్ట్ అధికారి నలజాల రాధకృష్ణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, బేస్ వర్క్ షాప్ ఇంఛార్జి జీ.వి. సత్యనారాయణ, ఇంఛార్జి మేనేజర్ కోటయ్య, బీఈఎంఎల్ డీజీఎం సతీష్ లతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనతో పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందనున్నాయి

**-ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రజా పాలన కార్యక్రమంలో పేద ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందనున్నాయని రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని పెద్దంపేట, నవాబ్ పేట గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులతో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాలలోని ప్రజలు సంక్షేమ పథకాల కోసం ఆరు గారంటీ కోసం దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను అందుకోవాలని ఎంపీపీ సూచించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పేదలకు 6 గ్యారంటీలలో రెండు గ్యారంటీలు వెంటనే అమలు చేశారని, త్వరలోనే మరో నాలుగు పథకాలు కూడా పేద ప్రజలకు అందనున్నయన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, మైనింగ్ ఏడి ఆర్.సాయినాథ్, డిఎల్ పిఓ రాంబాబు, తహసీల్దార్ బోర్కర్ రామచంద్రరావు, ఎంపీడీవో ఇనుముల రమేష్, ఎంపీఓ కాటం భాస్కర్, సర్పంచులు నాగరాజు, గాజుల స్రవంతి, ఎంపీటీసీలు మారగోని కర్ణ కుమారస్వామి, కామ శ్రీనివాస్, మద్దిల భూమన్న బాపన్న, కుమార్, వైకుంఠం, రాజేందర్, గ్రామ సెక్రటరీ కరీమా, శ్యామ్, ఏవో మోహన్, ట్రాన్స్ కో ఏఈ తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.

**- సీనియర్ సివిల్ జడ్జి అర్జున్.**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జి ఎం. అర్జున్ అన్నారు. పెద్దపల్లి మండలం హన్మంతునిపేటలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న జడ్జి అర్జున్ పేదరికాన్ని నిర్మూలించడానికి సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శంకర్, సభ్యులు కె. శ్రీధర్, వి. రమేష్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నుచ్చు శ్రీనివాస్, పంగ శంకర్, డిఆర్డిఏ అదనపు పిడి సునీత, ఎస్సై మల్లేశం, విండో డైరెక్టర్ కుమార్, న్యాయవాదులు సంపత్ రావు, నరేష్, హనుమాన్ సింగ్, సతీష్, చైతన్య విద్యా భారతి స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గయ్య కుటుంబానికి లయన్స్ క్లబ్ చేయూత....

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని తుర్కలమద్దికుంట గ్రామానికి చెందిన ఈదునూరి దుర్గయ్య ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోగా దుర్గయ్య కుటుంబ%శీ% తో పాటు అద్దెకు ఉన్న ఆశా కార్యకర్త అరుణ శ్రీనివాస్ కుటుంబం ఆదుకోవడానికి ముందుకు వచ్చిన లయన్స్ క్లబ్ 11,000/- రూపాయల ఆర్థికసహాయం, 50 కిలోల బియ్యం దుర్గయ్య కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ సాదుల వెంకటేశ్వర్లు, ట్రెజరర్ లయన్ గంట్ల రాంచంద్రారెడ్డి, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, సీనియర్ సభ్యులు లయన్ ముత్యాల రాజయ్య, లయన్ తాళ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణీ.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మండల కేంద్రమైన కాల్వ శ్రీరాంపూర్ లో శనివారం అయోధ్య రాముల అక్షింతలను అయ్యప్ప స్వాములతో పాటు విశ్వహిందూ పరిషత్ నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటికి పంపిణీ చేశారు. అయోధ్య రామాలయం చిత్రపటం తో పాటు అక్షింతలు అందజేశారు. మండలంలోని మొట్లపల్లి, కిష్టంపేట గంగారం, కూనారం, పందిళ్ళ గ్రామాల్లో ఇంటింటికి అయోధ్య రామాలయం చిత్రపటం తో పాటు అక్షింతలు అందజేశారు. ఆయా గ్రామాల్లో భక్తులు మహిళలు భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# గుడి బడి గ్రామాలకు ఉపయోగపడే అవసరాలు

**సూర్య మేడిపల్లి**

మండలంలోని వల్లం పల్లి,పోరుమళ్ళ,తొంబర్రావ్ పేట్,గుండ్ల పల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాల భవనాలను శనివారం రోజు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజక వర్గఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జగిత్యాల జిల్లా జెడ్ పి చైర్ పర్సన్ శ్రీమతి దావ వసంత తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్ పి చైర్ పర్సన్ దావ వసంత మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఎమ్మెల్యే రమేష్ బాబు సహకారంతో మహిళా సమైక్య భవన నిర్మాణానికి జెడ్ పి నిధులు కేటాయించి నిర్మించమని అన్నారు. గత ప్రభుత్వం మీ గ్రామానికి 6కోట్లు నిధులతో గ్రామ అభివృద్ధికి తోడ్పడిందని అన్నారు. అభివృద్ధి చేసే నాయకులకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్ళినా ఆ గ్రామంలో గుడి,బడి గ్రామ పంచాయతీ లు గ్రామ అవసరాలు తీర్చేందుకు ఉపయోగ పడతాయని అన్నారు. ఏ సమస్య అయినా ముందుగా గ్రామ పంచాయతీలో



చర్చించుకొని పరిష్కరించు కొంటాం అని,అట్టి పవిత్రమైన ఆలయం గ్రామ పంచాయితీ అని అన్నారు. ఈ సందర్భంగా రాజకీయాలలోకి ఉన్నత చదువులు చదువుకొన్న మేదావులు రావాలని కోరారు. తెలంగాణ తెగువను,తాగాలను గుర్తించి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వం మారితే ప్రజా పాలన మెరుగు పడుతుందన్నారు. తెలంగాణా ఇచ్చిన కాంగ్రెస్ సంక్షేమ రంగంలో 6గ్యారంటీ లతో ముందుకువె ాయి తెలంగాణ అభివృద్ధి కి తోడ్పడుతుంది అని అన్నారు. మన ప్రభుత్వ పాలన రేపటితో నెల రోజులు, ఇప్పటికే మహిళా తల్లులు ఉచితంగా నేటికి 8కోట్ల ప్రయాణాలు చేశారని అన్నారు. ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో 6గ్యారంటీ ల వినతి పత్రాలు జగిత్యాల జిల్లాలోనే 2లక్షల89వేల వినతి పాత్రలు ప్రభుత్వా నికి అందాయని తెలిపారు. వల్లంపల్లి, మాచాపుర్, దమ్మన్న పేట్ గ్రామాల మధ్య లింక్ రోడ్ బ్రిడ్జి నిర్మాణం త్వరలో చేపడతాం అని అన్నారు. ఈ కార్యక్రమాలలో జగిత్యాల జిల్లా జెడ్ పి వైస్ ఛైర్మెన్ ఒద్దినేని హరి చరణ్ రావు,ఎంపీపీ దొనకంటి ఉమాదేవి, డి అర్ డి ఎ పిడి సుధీర్, అర్ డి ఓ రాజేశ్వర, తహశీల్దార్ వసంత, ఎంఎ ి డిఓ వెంకటేష్ జాదవ్,సింగిల్ విండో ఛైర్మెన్ మెన్నేని రవీందర్ రావు,వల్లంపేల్లి సర్పంచ్ వెలమ సమత నవీన్ రెడ్డి,పోరుమళ్ల గ్రామ సర్పంచ్ తౌటి తిరుపతి రెడ్డి,గుండ్ల పల్లి సర్పంచ్ సంపత్ కుమార్, తోంబర్రావ్ పేట్ సర్పంచ్ మామిడి సత్తమ్మ ధర్మా రెడ్డి లు వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంటు రమేష్ రెడ్డి,నరేష్ రెడ్డి లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు పాలనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన సదస్సుకు హాజరై మాట్లాడుతూ.. నియంతృత్వ పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని,ప్రజల మధ్యలో ఉండి ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా పనిచేస్తమని,శ్వేత పత్రం అడ్డుపెట్టుకొని సంక్షేమం ఆపం,గత ప్రభుత్వం చేసిన అప్పుల చిట్టా ప్రజలందరికీ తెలవాలని శ్వేత పత్రం విడుదల చేసినం,ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చాము,ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజుల్లో ప్రగతి భవన్ ను ప్రజా భవన్ మర్చినం,వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం,మన రాష్ట్రాన్ని ఆదర్శంగా ఇతర రాష్ట్రాలు తీసుకోని పరిస్థితి వస్తుంది,ఇప్పటి వరకు ఆరు గ్యారంటీలకు సుమారు 150808 అప్లికేషన్లు వచ్చినయి,అందరికీ ప్రభుత్వ ఫలాలు అందడనే ప్రభుత్వ లక్ష్యం, సంక్షేమం ఒక వైపు,అభివృద్ధి మరొకక్క వైపు అనే చందంగా ప్రభుత్వ పాలన సాగుతుంది, ఎవరు ఆందోళన చెందవద్దు ప్రభుత్వ ఫలాలు అండదమే ప్రభుత్వ లక్ష్యం,జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత కేకే మహేందర్ రెడ్డి, జెడ్పీటీసీ పూర్మానీ మంజుల లింగారెడ్డి, సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్,తహసిల్దార్, ఎంపిడివో లచ్చాలు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రంపేట ను గ్రామ పంచాయతీగా మార్చండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



అన్యాయంగా సిరిసిల్ల మున్సిపాలిటీలో విలీనం చేసిన చంద్రంపేటను తిరిగి గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామంలోని పలు కుల సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి తీర్మాన పత్రాన్ని అందించారు. శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చంద్రంపేటకు చెందిన పలు కుల సంఘాల నాయకులు తరలి వచ్చి చంద్రంపేట ను తిరిగి గ్రామపంచాయ తీగా ఏర్పాటు చేయాలని కుల సంఘంలో తీర్మానం చేసుకున్న పత్రాలను కేకే మహేందర్ రెడ్డి కి అందించారు. చంద్రంపేటను మున్సిపాలిటీలో విలీనం చేసి ఇక్కడి ప్రజలకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు ఇంటి పర్మిషన్ కు 20వేల నుండి 40 వేలు వచ్చేదని కానీ ఇప్పుడు రెండు లక్షలు చెల్లించాల్సి వస్తుందని అన్నారు. మున్సిపల్ హౌస్ టాక్సీ కూడా విపరీతంగా పెంచారని, ముఖ్యంగా గ్రామీణ ఉపాధి హామీ పని లేకుండా పోయిందన్నారు. చంద్రంపేట్ రెడ్డికుల సంఘం, ఏకలవ్య సంఘం,ముదిరాజ్ సంఘం,వడ్డెర సంఘం,యాదవ సంఘం,పద్మశాలి సంఘం, అంబేద్కర్ సంఘం,మున్నూరు కాపు, అన్ని కుల సంఘాల అధ్యక్షులు కేకే మహేందర్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర దేవరాజు, కొలనూరు రమాదేవి, పట్టణ ఉపాధ్యక్షులు తడక వెంకటేశం, మ్యాన సత్యనారాయణ, కత్తెరపాక ఎల్లయ్య,కుల సంఘాల అధ్యక్షులు మొగిలి నాగరాజు,అనవేణి పరుశురాములు, ఆంజనేయులు,మధు రెడ్డి, దేవయ్య,కోలాకాని శ్రీనివాస్, నూనె శ్రీనివాస్, వేముల రాములు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నాయకులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పలువురు బిఆర్ఎస్ నాయకులు కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్,ఆరో వార్డు,22వ వార్డుకు చెందిన బి ఆర్ఎస్ నాయకులు,బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ గత ప్రభుత్వాల అరాచక పాలన చూసి అందులో ఇవ్వడం లేక కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ మాత్రమే అమలు చేస్తుందని గత ప్రభుత్వాలు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా ఇప్పటికీ అమలు కాలేదని కేకే మహేందర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,మాజీ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోనే ఎల్లప్ప,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, కల్లూరి చందన తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ శిక్షణ కేంద్రాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి జూనియర్స్ కబడ్డీ క్రీడాకారుల శిక్షణ కేంద్రాన్ని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్,బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, వార్డ్ కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా స్థాయిలో జరిగిన కబడ్డీ టోర్నమెంట్లో విజేతలుగా నిలిచి ఈనెల 11వ తేదీన గజ్వేల్ లో నిర్వహిం చనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు వెళుతున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారు లందరూ ఉత్తమమైన క్రీడాకారులుగా నిలిచి, భవిష్యత్తులో జరగబోయే రాష్ట్ర జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని విజయం సాధించాలంటే సరియైన శిక్షణ ప్రతి క్రీడాకారునికి ఎంతైనా అవసరమని,ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో కబడ్డీ క్రీడ రంగంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల,యువజన సంక్షేమ శాఖ అధికారి రామదాసు,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్,మాజీ జెడ్పిటిసి చెన్నమనేని శ్రీ కుమార్,సిరిసిల్ల కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నారాయణ,ఈ శిక్షణ కేంద్రం శిక్షకులు ప్రశాంత్, సుంకపాక మనోజ్ కుమార్,ఎండి మునీర్, కత్తెర వరుణ్,బైరి మధు,క్రీడాకారులు పాల్గొన్నారు.






## జైశ్రీరామ్ అనే నినాదాలతో నిండిపోయిన అనుపురం గ్రామం

**సూర్య వేములవాడ టౌన్**

అర్బన్ మండలం అనుపురం గ్రామంలో అయోధ్య శ్రీ రామ మందిర ప్రతిష్ట పూజిత అక్షింతల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. భజన పాటలతో ఇంటింటికి తిరుగుతూ అక్షింతలను భక్తులకు పంపిణీ చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అక్షింతలను స్వీకరించారు కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణారావు జడ్పిటిసి మేకల రవి ఎంపీటీసీ బాస రాజశేఖర్ పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు

## తంగల్లపల్లి ప్రెస్ క్లబ్ లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తేనీటి విందు ను స్వీకరించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి. ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి, జెడ్పిటిసి పూర్మాని మంజుల లింగారెడ్డి లకు పూల బొకే అందజేసి, శాలువాలతో సత్కరించిన ప్రెస్ క్లబ్ సభ్యులు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కు భవన్ నిర్మాణం కు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం అందించిన ప్రెస్ క్లబ్ సభ్యులు. జర్నలిస్టు సమస్యల పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రంగు శ్యామ్, ఉపాధ్యక్షుడు సిరి పాక ప్రణయ్, సహాయ కార్యదర్శి దుబ్బాక రాజు, గౌరవ సలహాదారులు పిల్లి శ్రీనివాస్, అందే దేవేందర్, సామల గట్టు, వెంగళ శ్రీనివాస్, క్లబ్ సభ్యులు లింగారెడ్డి,జలగం అనిల్ కుమార్, మోర శ్రీకాంత్, బర్లబాలు, యాదగిరి,రెడ్డి శేఖర్, మధు, సాగర్,పర్ష రాములు, శ్రీనాథ్, దినేష్, రాజేష్, యాదగిరి, ప్రశాంత్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాల్గం ప్రవీణ్, వైద్య శివప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## క్యాలెండరు ఆవిష్కరణ

**సూర్య బోయినపల్లి**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్ ) వాల్ క్యాలెండరు ని బోయినపల్లి ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం లో ఆవిష్కరించిన బోయినపల్లి మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతి ద్వారా పిల్లలలో సామర్థ్యల అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, నోడల్ అధికారి కె. రామారావు, తపస్ రాష్ట్ర కార్యదర్శి వి జగన్ మోహన్, మండల బాధ్యులు తిరుపతి, రవికుమార్, సురేందర స్వామి ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అయోధ్య రామయ్య అక్షింతలు ఇంటింటికి పంపిణీ

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండల కేంద్రము నుండి తడగొండ కి అయోధ్య రామ మందిర అక్షింతలు చేరుకోగా. శనివారం రోజు గ్రామ సర్పంచ్ చిందము రమేష్ ,బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికి సాయిబాబా ఆలయం నుండి హనుమాన్ ఆలయం వరకు అక్షింతలను భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం పూజలు చేసి ఇంటింటికి పంపిణీ కార్యక్రమం చేపట్టగా మహిళలు మంగళ హారతులతో , డి జె తో గణ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో భక్తులు మహిళలు, ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కరీంనగర్ నగరపాలక సంస్థకు వాటర్ హెూదా రావడం సంతోషం... గర్వకారణం

## - మేయర్ యాదగిరి సునీల్ రావు

## - రాబోయే రోజుల్లో నగర పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగు పరుస్తాం.

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దేశంలో పెద్ద పెద్ద నగరాలకు దీటుగా పోటిపడి... చిన్న నగరమైన కరీంనగర్ నగర పాలక సంస్థ వాటర్‌ం హెూదా దక్కించుకోవడం చాలా గర్వకారణమని నగర ప్రథమ పౌరులు మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం రోజు "స్వచ్ఛభారత్ మిషన్" స్వచ్ఛ్ సర్వేక్షన్ లో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ కు వాటర్‌ం హెూదాను ప్రకటించిన నేపథ్యంలో విలేకరులతో మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ బోనగిరి శ్రీనివాస్ సమావేశం ఏర్పాటు చేశారు. పాలకవర్గ సభ్యులు, పారిశుధ్య కార్మీకులు, సిబ్బంది కి మేయర్, కమీషనర్ స్వీట్లు తినిపిస్తూ... ఆనందం పంచుకున్నారు. పారిశుధ్య కార్మీకులకు మేయర్ యాదగిరి సునీల్ రావు పూల మొక్క ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... కరీంనగర్ నగర ప్రజలు, పాలకవర్గం సహకారం, పారిశుధ్య కార్మీకులు సిబ్బంది కృషి ఫలితంగా కరీంనగర్ నగరపాలక సంస్థ కు ఉత్తమ



అవార్డులు, హెూదాలు తక్కుతున్నాయని... ఇంత గొప్ప హెూదా కొసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. నగరపాలక సంస్థ కు వాటర్‌ం హెూద రావడంతో మాజీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, మాజీ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ లు మాతో పాటు మా పాలకవర్గం, అధికార యంత్రాంగం ను ప్రశంసించినట్లు తెలిపారు. వాటర్‌ం హెూద దక్కినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారని స్పష్టం చేశారు. ఈ వాటర్‌ం హెూదా కోసం నగరపాలక సంస్థ పోటీ పడటానికి నగరంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడంతో పాటు 40 ఫీట్ పై బడిన అన్ని రోడ్లలో ఫుట్ పాత్ తో కూడిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, చిన్న చిన్న రోడ్లలో ఎస్ డబ్లుజీ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మురుగు నీరు సులువుగా వెల్లేలా చర్యలు తీస్కున్నామని తెలిపారు. డంపింగ్ యార్డు సమస్య నుండి నగర ప్రజలకు త్వరలోనే విముక్తి లబిస్తుందన్నారు. బయోమైనింగ్ ప్రక్రియ కొన సాగు తున్నప్పటికీ డంపింగ్ కోసం వేరే స్థలం లేక బయోమైనింగ్ ప్రక్రియ కొంత ఆలస్యం అవుతుందని అన్నారు. ప్రతి రోజు 1000 మెట్రిక్ టన్నుల చెత్త బయోమైనింగ్ చేసినప్పటికీ.... ప్రతి రోజు నగరంలొ ఉత్పత్తి అయ్యే 200 మెట్రిక్ టన్నుల చెత్త మల్లీ వచ్చి చేరుతుందనన్నారు. ప్రభుత్వం మాకు ఒక స్థలం కేటాయిస్తే... ట్రిబులార్ పద్దతిలో చెత్తను అక్కడికి తరలించి ఎప్పటికప్పుడు చెత్తను మైనింగ్ చేస్తూ....




ప్రస్తుతం ఉన్న డంపు యార్డును క్లియర్ చేస్తామని తెలిపారు. ఇప్పటికే స్థలం కోసం జిల్లా పాలానాదికారికి తెలియజేయడం జరిగిందని... మాకు సరైన స్థలం కేటాయించాలన్నారు. అంతే కాకుండా నగరపాలక సంస్థ లో త్వరలోనే 24 గంటల మంచి నీటి సరఫరా ప్రాజెక్టు ట్రయల్ రన్ ప్రారంభిస్తామని తెలిపారు. ప్రస్తుతం హౌజింగ్ బోర్డు రిజర్వాయ్ పరిదిలోని 2 వేల నల్లా కనెక్షన్లకు మీటర్లు బిగించి ట్రయల్ చేస్తామని.... ట్రయల్ రన్ అనంతరం దశల వారిగా వెసులు బాటును బట్టి... నిధుల లభ్యత ప్రకారం ఒక ప్రణాళిక బద్దంగా 24 వాటర్ సప్లై ని విస్తరిస్తామని స్పష్టం చేశారు. రాబోవు రోజుల్లో రాష్ట్రం లో 24 గంటలు ఇచ్చే మొట్టమొదటి ఏకైక జిల్లా కరీంనగర్ నగరపాలక సంస్థ అవుతుందని ఆశా బావి వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ నగరపాలక సంస్థ స్వచ్ఛమైన నగరంగా.... అందమైన నగరంగా పేరు ప్రఖ్యాతి సాధిస్తుందని మేయర్ తెలిపారు. ఈ సమావే శంలో కార్పోరేటర్లు నేతికుంట యాదయ్య, బుచ్చిరెడ్డి, దిండిగాల మహేష్, బోనాల శ్రీకాంత్, ఎదుల్ల రాజశేఖర్, బండారి వేణు, భూమాగౌడ్, కుర్ర తిరుపతి, ఆకుల నర్మద నర్సయ్య, తుల రాజేశ్వరి బాలయ్య, సల్ల శారద రవీందర్, వంగల శ్రీదేవి పవన్, లెక్కల స్వప్న వేణు, సానిటేషన్ సూపర్ వైజర్ రాజమనోహర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ పాల్గొన్నారు.

# రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్

**సూర్య వేములవాడ టౌన్**



దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి ఆశీర్వచనం కల్పించారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కును ఆయన చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి ప్రసాదం చిత్రపటం ఆలయ అధికారులు అందజేశారు.

# ఓటరు జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలపండి

## - పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జనవరి 1, 2024 నాటి ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించడం జరిగిందని, క్లైమ్స్ , అభ్యంతరాలు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం రోజున మినీ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈ.ఆర్వో.లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా జనవరి 1, 2024 నాటి ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించడం జరిగిందని, అట్టి జాబితాలను పరిశీలించి క్లైమ్స్ , అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 22 నాటికి సమర్పించవచ్చని అన్నారు. ఈ నెల 20, 21 తేదిలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు (క్యాంపెయిన్) నిర్వహించడం జరుగుతుందని, ఫిబ్రవరి 2, 2024 నాటికి క్లైమ్స్ , అభ్యంతరాలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఫిబ్రవరి 8, 2024 నాటికి తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ రోజు నాటికి జిల్లాలో కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాలలో 7,00,315 ఓటర్లు నమోదు కావడం జరిగిందని, ఇందులో 3,38,108 పురుషులు, 3,62,175 మంది మహిళలు, 30 మంది ఇతరుల పేర్లు నమోదు అయినట్లు తెలిపారు. 224 సర్వీస్ ఓటర్లుగా నమోదు అయినట్లు తెలిపారు. జిల్లాలో కొత్తగా యువత ఓటర్లను కటాఫ్ తేదీలు అయిన జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1, 2024 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా స్వీప్ కార్యక్రమాలను బలోపేతం చేస్తామని తెలిపారు. అనంతరం డ్రాఫ్ రోల్ జాబితాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, టి.ఎస్. దివాకర, ఆర్డిఒలు నరసింహ మూర్తి, రాజేశ్వర్, కలెక్టర్ ఎన్నికల విభాగం తహశిల్దార్ హకీం, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా అభయహస్తం అమలు చేస్తాం

## - పథకాల అమలులో అవినీతికి తావులేదు. - అర్హులందరికీ దశలవారీగా గ్యారంటీ పథకాలు. - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు.

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పారదర్శకంగా అభయహస్తం పథకం అమలు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి మండలం నిట్టూరు, నిమ్మనపల్లి గ్రామాల్లో శనివారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ సంక్షేమ, ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి తావులేకుండా అర్హులైన వారికి అందిస్తామని అన్నారు. దశలవారీగా 6 గ్యారంటి పథకాలు అర్హులైన వారందరికీ అందించేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. రాబోయే ఐదు ఏళ్లలో ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ముందు వరుసలో అత్యంత



నిరుపేదలకు ఇండ్ల మంజూరు ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ. 2500 సహాయం అందిస్తుందని తెలిపారు. త్వరలోనే రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తామని అన్నారు. రైతు భరోసా పథకంలో రైతులకు, వ్యవసాయ కూలీలకు ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. చేయూత పథకం ద్వారా రూ 4 వేలు పెన్షన్ మంజూరు చేస్తామ న్నారు. అభయహస్తం అమలుకు ప్రభుత్వం గ్రామసభల ద్వారా దరఖాస్తులను స్వీకరించమని, దరఖాస్తు వివరాలు ఆన్ లైన్ లో నమోదు తర్వాత లబ్దిదారుల గుర్తింపు జరుగుతుందని అన్నారు. పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, పక్కాగా ప్రతీ హామీని అమలు చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామ్మూర్తి, దొంతి రాజయ్య, సర్పంచ్ పెరుక రుషిత, రాజేందర్, గిరెనేని సంపత్ రావు, ఎనగందుల నారాయణ, ఎనగందుల ప్రదీప్, మదరపు అంజన్ రావు, కట్కూరి సుధాకర్ రెడ్డి,పల్లేర్ల అంజి, వెలుపుల శ్రీనివాస్, గిరెనేని గోపాల్ రావు, శ్యామ్ రావు, ఆకుల శ్రీనివాస్, తూముల కంకాయ్, కుమార్, మాంకలి శ్రావణ్, నిర్జాన్, జెంజిరాల రమేశ్, సంపత్ రెడ్డి, శ్రీకాంత్, బోగ మహేందర్, షెంకర, విఠల్ మరియు తదితులు పాల్గొన్నారు.

# శ్రీలంకలో చిక్కుకున్న జిల్లా వాసి

## విషాదంలో కుటుంబ సభ్యులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామానికి చెందిన శంకరయ్య గత 14 ఏళ్లుగా సౌది అరేబియాలో పనిచేస్తున్నాడు. గత నెల 12న రియాద్ నుండి శ్రీలంక ఎయిర్ లైన్స్‌లో హైదరాబాద్‌కు వస్తున్న క్రమంలో పక్కసీట్లో చలికి వణుకుతున్న చిన్నారికి దుప్పటి కప్పే యత్నం చేయగా అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ ఆ చిన్నారి తల్లి అక్కడి పోలీసులకి ఫిర్యాదు చేసింది. భాష తెలియక విమాన సిబ్బందికి విషయం చెప్పలేకపోయినా బాధితుడు శంకరయ్య ప్రస్తుతం అక్కడి జైలులో ఉన్నాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో జైలుపాలైన తన భర్తను విడిపించాలని బాధితుని భార్య వేడుకుంటుంది.

# గ్రామాలలో పటిష్టంగా పారిశుద్ధ్య నిర్వహణ

## - కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మన గ్రామాన్ని మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం ఎలిగేడు మండలంలోని లాలపల్లి గ్రామం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పర్యటించి గ్రామంలోని పారిశుధ్య పనులను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత, గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పంచాయతీ ప్రథమ కర్తవ్యంగా విధులు నిర్వహించాలని, ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త వేరు వేరుగా సేకరించాలని, సెగ్రిగేషన్ షెడ్, కంపోస్ట్ పిట్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు గ్రామంలో మల్టీ లెవల్ వర్కర్లను వినియోగించి పారిశుధ్య చర్యలు



చేపట్టాలని, గ్రామంలోని పరిశుభ్రత పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మండలంలోని గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ఎంపీడీవో, ఎంపిఓలు పర్యవేక్షణ చేయాలని, ఉదయం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పారిశుధ్య పనులు పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలో మురికి నీటి నిర్వహణ, మానవ మలం నిర్వహణ, పారిశుధ్యంపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, అవసరమైన మేర సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కలెక్టర్ మాట్లాడి గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనుల నిర్వహణ, ఇంటి ముందు ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్, గ్రామంలో పండిస్తున్న పంట వివరాలను, గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి ఎన్. శిరీష, ఎం.పి.డి.ఓ. శ్రీనివాస మూర్తి, ఏ.పీ.ఓ. అనిల్ రెడ్డి, సంభందిత అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

# లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా బొమ్మల కొలువు వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 %ఒ% ఏపీఏ ఏరియాల లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం సెంటినరీ కాలనీ లోని సి.ఎన్.సి.ఓ.ఏ. క్లబ్ నందు ఆర్జీ-3 ఏరియా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి-సుధాకరరావు, ఏపీఏ జీఎం కొప్పుల విజయలక్ష్మి-వెంకటేశ్వర్లు అధ్యక్షతన బొమ్మల కొలువు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ (ఆపరేషన్స్) సతీమణి కళ్యాణి-ఎన్.వి.కే.శ్రీనివాస్, డైరెక్టర్ (ప్రాజెక్ట్ %ఒ% ప్లానింగ్) సతీమణి జీ.సునీత వెంకటేశ్వర రెడ్డి లు పాల్గొన్నారు. దీనిలో భాగంగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి పూజ కార్యక్రమాలతో వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకల్లో భాగంగా తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా సంక్రాంతి లక్ష్మి, వివిధ రకాల బొమ్మలు, భోగి మంటలు, బతుకమ్మ, సమ్మక్క సారలమ్మ జాతర, వినాయకుడు, శివుడు , సింగరేణి తల్లి నమూనాలతో పాటు వివిధ రకాల బొమ్మలతో ఏర్పాటు చేసిన బొమ్మలు అందరినీ ఆకట్టుకున్నాయి. వన్యప్రాణులను సంరక్షించడం



తో పాటు పల్లె వాతావరణం అనే వివిధ రకాల అంశాలపై అవగాహన కలిగేలా బొమ్మలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలుగు ప్రజలు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించే వేడుకల్లో బొమ్మల కొలువు అతి ముఖ్యమైనదని, ఇది పూర్వీకులు మనకు ఇచ్చినటువంటి మంచి సాంప్రదాయమని బొమ్మల కొలువు అనేది తెలుగు ప్రజల సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేయడమే కాకుండా భవిష్యత్ తరాల వారికి కూడా పరిచయం చేయడానికి ఉపయోగపడుతుందని, తద్వారా సంస్కృతి సంప్రదాయాలు ఎప్పటికీ కాపాడబడుతాయని, ప్రస్తుతం ఉన్నటువంటి రోజు వారి బిజీ జీవితాన్ని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి వేడుకలను సద్వినియోగం చేసుకుంటూ మన పిల్లలను పాల్గొనేలా ప్రోత్సహించాలని అన్నారు.ఇందులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సింగరేణి తల్లి, మసీదు, చర్చి నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయని తెలియజేశారు. భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు చాలా బాగుందని, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయుటకు సహకరించిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మన సాంప్రదాయాలను తెలియజేసే స్టాల్స్ విజేతలను ముఖ్య అతిథులు బహుమతులను అందజేశారు. ఈ బొమ్మల కొలువును ఆర్జీ-3 జీఎం నరేంద్ర-సుధాకరరావు, ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు లు సందర్శించారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ జీఎం సతీమణి ఎస్.పద్మ వెంకటేశ్వర్లు, లేడీస్ క్లబ్ కార్యదర్శి సి.హెచ్. గీతా రాణి, సంయుక్త కార్యదర్శి హరిణి, ట్రెజరర్ ప్రసన్న, కమిటీ సభ్యులు లావణ్య,నిఖిత ,కోమలి లతో పాటు ఇతర ఏరియాల క్లబ్ సభ్యులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 17 వరకు ఆన్లైన్ నమోదు పూర్తి.

**-తాహసిల్దార్ జాహెద్ పాష, ఎంపీడీవో రామ్మోహన చారి.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రజాపాలన కార్యక్రమం ద్వారా వచ్చిన అప్లికేషన్లు ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభించామని ఈ నెల 17 లోపు ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామని కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జాహెద్ పాషా,ఎంపీడీవో రామ్మోహన చారి లు తెలిపారు.డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్ నమోదు చేస్తున్నామన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన చారి ,తాసిల్దార్ జాహెద్ పాషా ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 12 వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం 14 కంప్యూటర్ల ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని అదనంగా మరో 6 కంప్యూటర్లు కావాలని కోరినట్లు వారు తెలిపారు. ఈనెల 17వ తేదీలోపు తప్పులేకుండా అన్ని దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామ్మోహన చారీ, తహసీల్దార్ జాహెద్ పాషా,మండల నోడల్ ఆఫీసర్ నాగ ఐలేశ్వర్, ఎంపీఓ గోవర్ధన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అయోధ్య అక్షింతలతో శోభాయాత్ర

**సూర్య, సెంటినరీ కాలనీ**



అయోధ్య రామున్ని తాకిన అక్షింతలతో శుక్రవారం రాత్రి రత్నాపూర్ గ్రామంలో భారీ శోభాయాత్ర జరిగింది. సెంటినరీ కాలనీ లోని రామాలయం నుండి రత్నాపూర్ రామాలయం వరకు శోభాయాత్ర జరిగింది. పాదరక్షలు ధరించకుండా అక్షింతలు మోస్తూ, మేళా తాళాలతో, పూలభిషేకాలతో, ఇంటింటికీ హారతులతో, హరే రామ సంకీర్తనలతో శోభాయాత్ర జరిగింది. శనివారం ఇంటింటా అయోధ్యని తలువాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో భారీగా భక్తులు పాల్గొన్నారు.

## అలరించిన సీతారాముల వేశాధారణలు

**సూర్య, మెట్ పల్లి**



పట్టణంలో సీతారాముల వేశాధారణలు ప్రజలను మంత్ర ముగ్దులను చేశాయి. శనివారం అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను గోల్ హనుమాన్ ఆలయం 18 ,వార్డులలో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో భజనలు చేస్తూ బాలలు సీతారాముల వేషధారణలు వేయగా,మహిళలు కోలాటాలు వేస్తూ అక్షింతలు ఇంటింటికి వితరణ చేశారు. ఈ కార్యక్రమలో కౌన్సిలర్ చెట్ల పెల్లి మీనా- సుఖేందర్ గౌడ్, జుంగుల అనిల్ గౌడ్, ప్రదీప్, పుల్లూరి నవీన్ మరియు భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ వైద్యాధికారి,ఎం.ఎల్.హెచ్.పి. పోస్టులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం జాతీయ ఆరోగ్య మిషన్ పథకం ద్వారా జిల్లాలోని పల్లె దవాఖానాలలో ఖాళీగా ఉన్న (3) ఎం.ఎల్.హెచ్.పి. పోస్టులకు, బస్తీ దవాఖానాలలో ఖాళీగా ఉన్న (2) మెడికల్ ఆఫీసర్ పోస్టు లకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయుటకు జనవరి 12న ఉదయం 10 గంటలకు డి.ఎం. అండ్ హెచ్.ఓ. కార్యాలయంలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహి స్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ శనివారం తెలిపారు. ఎం.ఎల్.హెచ్.పి. పోస్టులకు ఎం.బి.బి.ఎస్., బి.ఏ. ఎం.ఎస్., బి.ఎస్సీ నర్సింగ్, జి.ఎన్.ఎం బ్రిడ్జ్ కోర్స్ తో పూర్తి చేసిన వారు (%వీదీదీూ% వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును), బస్తీ దవాఖానా మెడికల్ ఆఫీసర్ పోస్టులకు కేవలం ఎం.బి.బి.ఎస్. పూర్తి అయిన వారు మాత్రమే అర్హులని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ విద్యార్హతలు, సంబందిత కౌన్సిల్ రిజిష్ట్రేషన్, కులం సర్టిఫికేట్, 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్స్ తో కూడిన ఒక సెట్ జిరాక్స్, ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో నేరుగా వాక్ ఇన్ ఇంటర్వ్యూ కు హాజరు కావాలని ప్రమోద్ కుమార్ తెలిపారు.

## అయోధ్య శ్రీరాముడి అక్షింతలు పంపిణీ

**సూర్య - సుల్తానాబాద్**



ఈ నెల 22 న అయోధ్యలో శ్రీరాముడు కొలువు తీరి విగ్రహ ప్రతిష్టాపన, రామ మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా సాక్షాత్తు అయోధ్య నందు ప్రత్యేక పూజలు చేసిన అక్షింతలను శనివారం పట్టణంలోని 10 వ వార్డు గాంధీ నగర్ లో ప్రజలకు పంపిణీ చేసారు. గాంధీనగర్ కు చెందిన అర్చక స్వామి ,వేద పండితులు బ్రహ్మశ్రీ చిలుమోజు వీరాచార్యుల మంత్రోచ్చారణల మధ్య వార్డు కౌన్సిలర్ అనుమాల అరుణ బాపురావు, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్, శ్రీరామభక్త బృందంచే మంగళవాయిద్యాలతో ఇంటింటికి, గడపగడపకు అక్షింతలను భక్తులకు అందజేశారు. శ్రీరామ భక్తులు కొండబత్తుల రక్షిత- ఆంజనేయులు దంపతులు శ్రీరాములవారి చిత్రపటానికి పూలమాలలు వేసి మహిళలతో కలిసి ఊరేగింపుగా బయలుదేరి రామనామ సంకీర్తనలతో గాంధీనగర్ లో శోభాయాత్ర నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు శ్రీరాముల వారి చిత్రపటానికి పూలమాలలు వేసి మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కామని సోని - రాజేంద్రప్రసాద్, తుమ్మ అరుణ- వెంకటేశం, పబ్బతి నితారెడ్డి, సిరిపురం రమేష్, తుమ్మ నిశాంత్, చిలగాని లక్ష్మణ్, కొమురవెల్లి రమేష్ ,నల్ల గణేష్, నీరజ్ కుమార్ లతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కట్ట రాంబాయమ్మ కుటుంబ సభ్యులను సగర సంఘం సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో సగర సంగం సభ్యులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాలు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామంలో శనివారం పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఆగ్రామంలో రహదారి వెంట పోతున్న వారిని పిచ్చికుక్క వెంటపడి పోగుల కౌశిక్, దుర్గం రాఘవ, బోలమల్ల శివలను దాడి చేసి కరిసింది. పిచ్చికుక్క దాడిలో గాయాల పాలైన బాధితులను వైద్యం కోసం కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మండలంలోని పలు గ్రామాల్లో పిచ్చి కుక్కల దాడి పెరిగింది. కొన్ని వీధి కుక్కలకు రోగాల బారిన పడి వాడల వెంట తిరుగుతున్నాయి. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి గ్రామాల్లో పిచ్చి కుక్కల బెడదల నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి కనబడుటలేదు

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన కంకణాల దుర్గయ్య వయస్సు 67 సంవత్సరాలు గత కొంతకాలంగా అతనికి మతిస్థిమితం లేనందున డిసెంబర్ 21వ తేదీ నాడు ఎవరు లేని సమయంలో ఇంటి నుండి వెళ్లారు అప్పటినుండి ఎంత వెతికనా కనబడట్లేదు దయచేసి ఎవరికైనా కనబడిన యెడల సమాచారం ఇవ్వగలరని కుటుంబ సభ్యులు కోరుచున్నారు. వెళ్లిన సమయంలో అతని ఒంటిపై షార్ట్ ,తెల్ల షర్టు ,గీతలు కలిగిన ఎరుపు రంగు టవాలు కలదు ఆచూకీ తెలిసినవారు 8464942993,6309722349 ఇట్టి నెంబర్లకు సమాచారం ఇవ్వగలరు వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

## అధైర్య పడకండి అండగా ఉంటా

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీకి చెందిన బూర వజ్రవ్వ తొంటి ఎముక అరిగి మంచానికే పరిమితమై, వైద్యం చేయించుకోవడానికి డబ్బులు లేక గత కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్న పరిస్థితిని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వివరించిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్( చోటు),ప్రభుత్వ పరంగా అండగా ఉంటానని అధైర్య పడకండి అని వజ్రవ్వకు హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీనిధి శివనగర్ పరస్పర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముదిరి ంచిన 2024 కాలమాల క్యాలెండర్ను శనివారం రోజున ఆవిష్కరించారు. సిరి సిల్ల శివాలయంలో శ్రీనిధి శివనగర్ పరస్పర సంక్షేమ సంఘం ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ను మున్సిపల్ వైస్ చైర్మన్ మంచి శ్రీనివాస్, దేవాలయ ప్రధాన అర్చకులు హనుమం తు పంతులు చేతుల మీదుగా ఆవిష్కరించారు .శ్రీనిధి సంక్షేమ సంఘం ద్వారా నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతున్నామని ఇందులో భాగంగా ప్రతి ఏటా ముద్రించే క్యాలెండర్ను ఈ సంవత్సరం కూడా ముదిరించినట్లు తెలిపారు.

## ప్రథమ స్థానంలో నిలిచిన నారాయణ విద్యార్థికి సన్మానం

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయిలలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో నారాయణ పాఠశాలలో చదువుతున్న ఆరవ తరగతి విద్యార్థి ఎం.జస్వంత్ చెస్,క్యారం పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులను స్వీకరించారు.ఈ సందర్భంగా సిరిసిల్లలోని నారా యణ స్కూల్ లో నిర్వహించిన కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జిమోల్ బీజు,అకా డమిక్ డీన్ మహేష్,ఏవో శ్రీనివాస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు,విద్యార్థులు శాలువా, మెమెంటోతో సత్కరించారు.

## ప్రజలు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి.

**- జిల్లా న్యాయమూర్తి జితేందర్.**

**సూర్య,రాయికల్**

రాజ్యాంగబద్ధంగా కేటాయించబడిన చట్టాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా న్యాయమూర్తి టీ జితేందర్ అన్నారు మండలంలోని కిష్టంపేట గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి జితేందర్ మాట్లాడుతూ ప్రజలు న్యాయ సేవలను ఎలా ఉపయోగించుకోవాలి,ఏలాంటి చట్టాల వల్ల ఎలాంటి న్యాయం జరుగుతుంది అనే అంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి తప్ప,చట్టాలను చేతుల్లోకి తీసుకోవద్దని,ప్రతి ఒక్కరు చట్టాలకు లోబడి పనులు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రాయికల్ ఎస్సై అజయ్,ఏఎస్ఐ దేవేందర్,గ్రామ సర్పంచ్ జాన స్వరూప,ఉప సర్పంచ్ రాజేశ్వర రెడ్డి,కోర్ట్ కానిస్టేబుల్ మహేందర్, బ్లూ కోర్టు కానిస్టేబుల్ అశోక్ పాల్గొన్నారు.

# తెలంగాణ కళాకారులను విస్మరించొద్దు

## - టీజేఏసీ కళాకారుల కమిటీ చైర్మన్ ఎల్ల పోశెట్టి

**సూర్య వేములవాడ టౌన్**

తెలంగాణ కళాకారులు ఐక్య కార్యాచరణ సమితి వేములవాడ నియోజకవర్గం కళాకారులు సమావేశం కళాసంస్థల ప్రధాన కార్యాలయం నందు ఏర్పాటు చేశారు. కళాకారులు తమ తమ గీతాలను గేయాలను నాటక ప్రదర్శనలను వినిపించారు. ప్రదర్శించారు అనంతరం డి జే సి కళాకారులు కమిటీ చైర్మన్ ఎల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కళాకారులను విస్మరించకుండా కళాకారులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రాష్ట్ర ఉద్యమకారుల పోరాటాన్ని



గుర్తించి మేనీ పోస్టోలో ప్రకటించడం చాలా సంతోషం అలాగే ఈ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులను కూడా గుర్తించి ఉద్యమ పోరాట కళాకారులు అందర్నీ జిల్లా కేంద్రం నందు 250 చదరపు గజాల స్థలం ఇవ్వాలని కళాకారులకు నెలకు గౌరవ వేతనం 20వేల రూపాయలు ఇచ్చి కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లపోశెట్టి బొద్దు రాములు సావనపల్లి శ్రీనివాస్.వారల దేవయ్య. కనపర్తి హనుమండ్లు. వనం రాజయ్య. మారం ప్రవీణ్. గంగ శ్రీకాంత్. దొంగరి లక్ష్మీరాజం. బుర్రి శంకరయ్య లక్ష్మీనారాయణ. వెంపటీ సంతోష్ కుమార్ బిల్ల వెంకట నరసయ్య మొగిలోజు లక్ష్మీరాజం తదితర కళాకారులు పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ జాతీయస్థాయి స్టాప్ వాలీబాల్ పోటీలకు ఎంపికైన ఎండపల్లి విద్యార్థి

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలం కేంద్రంలోని ఎండపల్లి గ్రామానికి చెందిన పులి ప్రనిక్ రతన్, జాతీయస్థాయి 67వ ఎస్ జి ఎఫ్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మారేపలి ్లకృష్ణారెడ్డి తెలిపారు. జాతీయస్థాయిలో పాల్గొనే ప్రనిక్ రతన్, కు వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి 5000 రూపాయలు స్పోర్ట్స్ కిట్టును అందజేశారు. ప్రనిక్ రతన్, డిసెంబర్ నెలలో 21 నుంచి 23 వరకు నిర్మల్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో కరీంనగర్ జిల్లా తరపున పాల్గొని మంచి ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. జాతీయస్థాయి పోటీలు ఈ నెల 10 నుంచి 15 వరకు రాజస్థాన్ జరిగే 67వ జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో తెలంగాణ జట్టు తరపునపాల్గొంటారు ఈ సందర్భంగా ప్రనిక్ రతన్ ను జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మారేపల్లి కృష్ణారెడ్డి ,గ్రామ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి ఎంపిటిసి ఎండి బషీర్ సీనియర్ క్రీడాకారులు శ్రీనివాస్ రెడ్డి , రవీంద రేడ్డి, ఇబ్రహీం, బి.కొమురయ్య, పులి కిరణ్ కుమార్, గ్రామ ప్రజలు అభినందించారు.



## ఫోక్సో భాధితులకు సహాయం అందించాలి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

బాల కార్మికులను నిర్మూలించడమే లక్ష్యం తిమ్మాపూర్ సమాజంలో ఫోక్స్ బారిన పడిన బాధితులను గుర్తించి కావలసిన సహాయాన్ని అందించాలని సర్పంచ్ జక్కని శ్రీవాణి రవీందర్ అన్నారు. శనివారం మండలంలోని మహాత్మనగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో బాలలు భిక్షాటన చేయు పిల్లలను గుర్తించి బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని అన్నారు.బాల కార్మికులు లేకుండా చేయడమే ముఖ్య ఉద్దేశమని ప్రతి ఒక్కరు ఆ దిశగా పాటు పడాలని కోరారు. ముఖ్యంగా గ్రామంలో బాల్యవివాహాలను నిరోధించడంలో గ్రామపంచాయతీ పాలకులు ఆయా శాఖల అధికారులు కీలక పాత్ర పోషించి ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దాలని చట్టబద్ధమైన దత్తతను గుర్తించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడమే ఈ సమావేశం ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసి డిపిఓ అరవింద, సూపర్వైజర్ శ్రీలత, అంగన్వాడి టీచర్లు కవిత, పద్మ, నాయకులు అశోక్, దుర్గ ప్రసాద్, సిబ్బంది జవార్, ఉధయభాను,పాల్గోన్నారు.

## 8 న రామాలయంలో సహస్ర దీపాలంకరణ

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ పట్టణంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఈనెల 8వ తేదీ సోమవారం రోజున ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా " సహస్ర దీపాలంకరణ " జరుపుతున్నట్లు దేవస్థాన ధర్మకర్తలు చక్రధర్ తెలిపారు. ఈ ఉత్సవాన్ని సోమవారం తెల్లవారుజామున దీపాలంకరణతో పాటు అందమైన రంగవల్లులతో అమ్మవారిని చిత్రీకరించడమే కాకుండా దేవాలయాన్ని కూడా రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుప్పావై, పాశురాల ప్రబంధం పారాయణం, కుంకుమార్చన, తులసి అర్చన, పుష్పార్చన, విశేష హారతి నిర్వహించనున్నాయని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరాచార్యులు తెలిపారు.

## నూతన ఎస్ఐ వంశీకృష్ణకు పలువురి నాయకుల సన్మానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలానికి నూతన ఎస్ఐగా వంశీకృష్ణ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం ఎస్ఐ ని కరీంనగర్ జిల్లా బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మారం తిరుపతిరెడ్డి, తీన్మార్ మల్లన్న టీం వీణవంక మండల అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, రేగళ్ల వినయ్ చందర్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో వేర్వేరుగా సన్మానించారు.

## కారు అద్దాలు ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**సూర్య, వీణవంక**



గుర్తు తెలియని వ్యక్తులు కారు అద్దాలు ధ్వంసం చేసిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వీణవంక మండల కేంద్రానికి చెందిన గాదే సంపత్ ఇంటి ముందు పార్కింగ్ చేసిన కారును రాత్రి సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని పేర్కొన్నారు. అద్దాలు ధ్వంసం చేసిన వ్యక్తిని పట్టుకొని చట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని తెలిపారు. సంపత్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కి కూత వేట దూరంలో ఉన్న మా ఇంటి దగ్గరే ఇలాంటి పరిస్థితి ఉందంటే పోలీసులు ఇంకా నిఘా పెంచాలని, ప్రతిరోజు రాత్రి పోలీసులతో పెట్రోలింగ్ చేయించాలని, అలాగే ప్రధాన వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

## హుజురాబాద్ లో విస్తృతంగా రామన్న అక్షింతల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



అయోధ్య రామాలయ అక్షింతల పంపిణీ కార్యక్రమం శనివారం హుజురాబాద్ లో విస్తృతంగా జరిగింది. ఈ సందర్భంగా రామ భక్తులు రామన్న అక్షింతలను పట్టణంలోని ప్రముఖులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పాలడుగుల అలేఖ్య, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి, హుజురాబాద్ ఆర్డిఓ ఆర్. రాజు, పోలీస్ స్టేషన్ లో రూరల్ సిఐ సంతోష్ కుమార్, హుజురాబాద్ తహశీల్దార్ విజయకుమార్ తో పాటు కేరళ, శాతవాహన, కృష్ణవేణి, వివేకవర్ధిని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు, సిబ్బందికి పోలీసులకు, కోర్టు సిబ్బందికి విద్యార్థులకు అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, ప్రధాన కార్యదర్శి వొడ్నాల విజయ్, ఉపాధ్యక్షులు యంసాని శశిధర్, భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమానికి విశేష స్పందన

**సూర్య బోయినపల్లి**



డిసెంబర్ 28 నుండి శనివారం వరకు బోయినపల్లి మండలంలో మొత్తం గ్రామపంచాయతీలలో ప్రజాపాలన దరఖాస్తులు 12643 వచ్చినట్లు ఎంపీడీవో నల్ల రాజేందర్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తాసిల్దార్ పుష్పలత ,ఎంపీడీవో నల్ల రాజేందర్ రెడ్డి పర్యవేక్షణలో ప్రజాపాలన కార్యక్రమం సజావుగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగిందని అన్నారు. స్వీకరించిన ప్రజాపాలన 6 గ్యారంటీల దరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రక్రియ మండలంలో తాసిల్దార్ ఎంపీడీవో పర్యవేక్షణలో కొనసాగుతాయని తెలిపారు. ఆరు గ్యారంటీల తో పాటు రేషన్ కార్డు ఇతర సమస్యలు పరిష్కారం కోరుతూ దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.

## హుజురాబాద్ డిపో మేనేజర్ గా శ్రీకాంత్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ఆర్టీసీ డిపో నూతన మేనేజర్ గా సామల శ్రీకాంత్ ను అధికారులు బదిలీ చేశారు. హుజురాబాద్ డిపో మేనేజర్ గా ఇంతకాలం పని చేసిన పుష్పాల అర్పిత వరంగల్ స్టాఫ్ కాలేజీ ప్రిన్సిపాల్ గా బదిలీ కావడంతో ఆమె స్థానంలో కల్వకుర్తి డిపో మేనేజర్ గా పని చేసిన సామల శ్రీకాంత్ ను హుజురాబాద్ కు బదిలీ చేశారు. కాగా శనివారం శ్రీకాంత్ డిపో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించారు. బదిలీ అయినా డిపో మేనేజర్ అర్పితను కార్మికులు, ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ హుజురాబాద్ డిపో లాభాల్లోకి రావటంలో కార్మికుల పాత్ర గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, కార్మికులు, డ్రైవర్లు, కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా రెడ్డిపల్లి సర్పంచ్ నర్సయ్య

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కట్ట రాంబాయమ్మ మరణించగా విషయం తెలుసుకున్న సర్పంచ్ పోతుల నర్సయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపి తక్షణ సహాయం నిమిత్తం 2000 రూపాయలను కుమారుడు ఐలయ్యకు అందించారు. సర్పంచ్ వెంట మండల వికలాంగుల సంక్షేమ అధ్యక్షుడు పైడిమల్ల శ్రీనివాస్, కట్ట స్వామి, శ్రీనివాస్, శ్రీను, సదయ్య ఉన్నారు.

## నిరుద్యోగులు ఉద్యోగమేళాను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, హుజురాబాద్:**

జిల్లాలోని నిరుద్యోగులు జిల్లా కేంద్రంలో ఈనెల 9వ తేదీన ఏర్పాటు చేయబోయే ఉద్యోగమేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారి దేవేందర్ రావు తెలిపారు. మేళాకు వచ్చే నిరుద్యోగులు ఆక్సిస్ బ్యాంకు, త్రెడ్జ్ ఐటి, నవతా రోడ్ ట్రాన్స్ పోర్ట్ లో పనిచేయుటకు ఆఫీసర్, సీనియర్ ఆఫీసర్, అసిస్టెంట్ మేనేజర్, ఐటీ మేనేజర్, బిజినెస్ డెవలప్ మెంట్ ఎగ్జిక్యూటివ్, కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్, టెలీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, ఫార్మసిస్ట్, క్లర్క్, గ్రాడ్యుయేట్ లైన్, మెకానిక్, డ్రైవర్స్, క్లీనర్లు తదితర పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఎస్.ఎస్.సి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, తదితర విద్యార్హతలు ఉన్నవారు తమ అర్హత కు తగిన ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలని, 12,000 నుంచి 25 వేల రూపాయల వేతనం ఉంటుందని 30 సంవత్సరాల లోపు వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేనివి

**- ట్రస్ట్ చైర్మన్ రఘునాథరెడ్డి నీ అభినందించిన ఏసిపి కరుణాకర్..**

**సూర్య, చిగురుమామిడి**



మండలంలోని అరుకాలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గాదె రఘునాథ్ రెడ్డి తన తల్లి పేరున నిర్వహిస్తున్న లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేనివని కరీంనగర్ రూరల్ ఏసిపి తాంద్ర కరుణాకర్ అన్నారు. ఆపదలో ఉన్న వారికి తామున్నామంటూ భరోసా కల్పిస్తూ, ఉన్నత విద్యను అభ్యసించాలనే పేద విద్యార్థులకు అన్ని రకాలుగా అండగా ఉంటూ, జర్నలిజం వృత్తిలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రఘునాథ్ రెడ్డి నీ ఏసిపి కరుణాకర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆంధ్రప్రభ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను సిఐ స్వామి తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విలేకరులు అనిల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరం

**- న్యాయమూర్తి స్వాతి**

**సూర్య, హుజురాబాద్ రూరల్:**

సమాజంలో ఉండే ప్రతి వ్యక్తి చట్టాలపై అవగాహన ఉండాలని హుజురాబాద్ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. స్వాతి అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామంలో న్యాయ సేవా కమిటి ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల హక్కులు గురించి తెలుసుకోవాలని, అలాగే చట్టాల వల్ల మహిళలకు కలుగుతున్న రక్షణ తదితర అంశాలపై అవగాహన ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా మోటార్ వాహనాల చట్టం పై డ్రంక్ అండ్ డ్రైవ్ పై గృహహింస, మనోవర్తి, ఆస్తి హక్కు తదితర అంశాలపై న్యాయమూర్తి న్యాయవాదులు, ప్రజలకు, మహిళలకు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంకణాల భగవాన్ రెడ్డి, న్యాయవాది కంకణాల విజయ రెడ్డి, యత్పతి అరుణ్ కుమార్, గ్రామ సర్పంచ్ లక్ష్మారెడ్డి,పలువురు న్యాయవాదులు, వార్డు సభ్యులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా పోలీస్ లను సంప్రదించండి

**- జిల్లా వ్యాప్తంగా 74 హాట్ స్పాట్ లో మఫ్టీలో నిఘా. - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**
విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ భరోసా ఇచ్చారు. జిల్లాలో 2023 సంవత్సరంలో షీ టీమ్స్ బృందాలు ద్వారా కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై 198 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సుమారు ఇరవై ఐదు వేల మంది విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. షీ టీమ్ ద్వారా 30 ఫిర్యాదులు రాగా 12 %ఖీ×=%లు 18 పెట్టి కేసులు లు నమోదు చేయడం జరిగిందనీ, మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారి కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. పన్నెం డు బాల్యవి



వాహాలను అడ్డుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చామని తెలిపారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని, మాన అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళల పై నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు జిల్లా వ్యాప్తంగా మూడు షి టీమ్స్ ఏర్పాటు చేసి ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని తెలిపారు. మహిళలు ముఖ్య గా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు .ఎవరైనా ఆకతాయిలు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు షీ టీమ్ నంబర్ 8712670783, లేదా పోలీస్ వాట్సప్ కంప్లైంట్ సెల్ 9346987153 లేదా డయల్ 100 సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచడతాయని తెలిపారు.

## అయోధ్య రామయ్య అక్షింతల శోభాయాత్ర

**నాగారంలో అయోధ్య రామయ్య అక్షింతలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న గ్రామస్తులు**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం నాగారం, మంగళపల్లి గ్రామాల్లో శనివారం అయోధ్య రామయ్య అక్షింతలతో గ్రామస్తులు,నాయకులు శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారి అక్షింతలకు చిత్రపటానికి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటికి స్వామి ఆరి అక్షింతలను అందజేయనున్నట్లు బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు తెలిపారు.అనంతరం గ్రామంలోని రాములోరి ఆలయంలో స్వామివారి అక్షింతలను ఉంచి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాస లావణ్య,బీజేపీ మండల అధ్యక్షుడు రామచంద్రం, నాయకులు తిరుపతి,గ్రామస్తులు భాస్కర్ రావు, నాగరాజు, శ్రీనివాస్,నాగభూషణం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

**-ప్రజల్లో లౌకికవాద స్ఫూర్తిని నింపి అజ్ఞానాన్ని పారద్రోలేందుకు కృషి**

**-జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షులు రుజఫర్**

**సూర్య-గోదావరిఖని:**



తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిరుపేద ప్రజల అభ్యున్నతి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ ఖాలిద్ ముబిహ్యా రు జాఫర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం పట్టణంలో నిర్వహించిన జమాతే ఇస్లామీ హింద్ పెద్దపల్లి జిల్లా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమది మతపరమైన, రాజకీయపరమైనటువంటి సంస్థ కాదని, ప్రజల్లో సోదర భావాన్ని, లౌకికవాదాన్నిపెంపొందించేందుకు తమ సంస్థ తీవ్రంగా ప్రయత్నిస్తుందని వివరించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నిలబెట్టుకోవాలని, తాము ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చినట్లు తెలిపారు రామగుండం నియోజకవర్గంలో సైతం నిరుపేదల సమస్యల పరిష్కారంలో స్థానిక శాసనసభ్యులు చూపాలని, స్థానికంగా ఉన్న తమ విద్యాసంస్థలను అప్ గ్రేడ్ చేయాలని కోరారు. రాష్ట్రంలో మైనార్టీలకు ఒక ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటుచేసి, మైనార్టీ విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోతే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి మద్దతు నిచ్చే విషయంపై ఆలోచించాల్సి వస్తుందని రుజఫర్ చెప్పారు. ఇంకా ఈ సమావేశంలో జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర అధికార ప్రతినిధులు మహమ్మద్ అబ్దుల్ బారి, అలీముద్దీన్ ఇర్షాద్, జిల్లా అధ్యక్షులు ముజమిల్ ఇర్ఫాన్, మేరాజ్ అహ్మద్, మొహమ్మద్ ఇస్మాయిల్, జమా మసీద్ అధ్యక్షులు ఫసియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బండ పెల్లిలో ప్రజా పాలన

**సూర్య చందుర్తి**
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని శనివారం రోజున చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో చందుర్తి జెడ్పిటిసి నాగం కుమార్ ప్రారంభించి కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా జెడ్పిటిసి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కొరకే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ముసుకు పద్మ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**-ఆరు గ్యారంటీల అమలుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది**

**-రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని:**



కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు శనివారం ఇక్కడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, అహంకార మైన మోసపూరిత మాటలను ప్రజలు నమ్మరనే విషయం మొన్నటి ఎన్నికల ఫలితాలతో తేటతెల్లమైందని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అపూర్వ మైన విజయాన్ని కట్టబెట్టారని, ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు మహాలక్ష్మి పథకము, ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల రూపాయల వరకు నిరుపేద కుటుంబాలకు ఆరోగ్య భీమా అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. మిగిలిన నాలుగు గ్యారెంటులను రాబోయే వంద రోజుల్లో తప్పకుండా అమలు చేస్తామని, ప్రతి నిరుపేద కుటుంబం ఆర్థిక భారంతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు, ఆడపిల్లకు పెళ్లి చేసే సందర్భంలో త్వరలోనే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద రూ. 1లక్ష తో పాటు ఒక తులం బంగారం అందజేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం రామగుండం, పాలకుర్తి మండలాలకు చెందిన లబ్ధిదారులకు షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన 202 చెక్కులు రాజ్ ఠాకూర్ అందజేశారు. అనంతరం లబ్ధిదారులకు ఏర్పాటు చేసిన భోజన వసతి కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించారు.

## యువత గంజాయి, మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దు

**-ఏసిపి తుల శ్రీనివాసరావు**

**సూర్య-గోదావరిఖని:**



యువత ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, వారికి మంచి భవిష్యత్ ఉందని, తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని గోదావరిఖని ఏసిపి తుల శ్రీనివాస్ రావు కోరారు. ఈ మేరకు శనివారం సాయంత్రం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మత్తు పదార్థాల నిర్మూలనకు యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తమ పోలీసులు గంజాయి సేవిస్తున్న వారిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు గంజాయి , మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని గుర్తు చేశారు. మత్తుమదార్థాలు సేవించి జీవితాలు నాశనం చేసుకోవద్దని, గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించడం ద్వారా నేర ప్రవృత్తి పెరుగుతుందని, ఎట్టి పరిస్థితుల్లో మాదకద్రవ్యాలను వాడకూడదని, గంజాయి ఇతరత్రా మదకద్రవ్యాలు అమ్మిన కొనుగోలు చేసిన నేరమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని సూచించారు. ఎవరైనా అనుమానితులు గంజాయి అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, గంజాయి రహిత పట్టణంగా గోదావరిఖని పట్టణాన్ని తీర్చిదిద్దాలని ప్రజలను ఏసిపి కోరారు. ఈ సమావేశంలో గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఎస్.ప్రమోద్ రావు, అదనపు సీఐ ఎన్. ప్రసాద్ రావు, ఎస్ఐ సుగుణాకర్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ టౌన్**



వేములవాడ పట్టణం లోని 27 వార్డులో ప్రజాపాలన కార్యక్ర´మాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. అర్హులందరు తప్పకుండ ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారందరికీ లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన సభలలో ప్రజల అందించే అన్ని రకాల దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో మహిళా ఆత్మహత్య

**సూర్య జగిత్యాల అర్బన్:**
అనారోగ్య కారణాల వల్ల బాధపడుతూ మహిళ ఆత్మహత్య చేసుకుందని జగిత్యాల పట్టణ పోలీసులు తెలిపారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల పట్టణం హనుమాన్ వాడకు చెందిన భోగ సౌమ్య (35) సంవత్సరాలు గత కొద్ది రోజుల క్రితం నుండి అనారోగ్యంతో తీవ్రమైన తలనొప్పితో బాధపడుతూ శనివారం ఉదయం ఆమె తల్లి ఇంటిలో చీరతో ఫ్యానుకు ఉరివేసుకొని చనిపోయింది. మృతురాలి కుటుంబ సభ్యులు వీరబత్తిని జమున ఫిర్యాదు మేరకు టౌన్ సిఐ నటేశ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## తానా దివాసన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం లోని ప్రజలు ఈ నెల 10 నెల నిర్వహించే తానా దివస్సును ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకొని సమస్య ల పరిష్కారం చేసుకోవాలి అని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఓ ప్రకటనలో తెలిపినట్లు చందుర్తి ఎస్సై సిరిసిల్ల అశోక్ శనివారం పాత్రికేయుల సమావేశంలో తెలిపారు ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మెట్‌పల్లిలో గంజాయి పట్టివేత

**సూర్యమెట్ పల్లి టౌన్**



మెట్ పల్లి పట్టణం వెంకట్రావుపేట్ లోని మల్లన్న టెంపుల్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న గంజాయిని సిఐ. లక్ష్మీనారాయణ పట్టుకు న్నట్లు తెలిపారు. సిఐ తెలిపినా వివరాల ప్రకారం శనివారం సాయంత్రం వాహనాల తనిఖీలూ చేస్తుండగా ఇద్దరూ వ్యక్తులు అనుమాన స్పదంగా కనిపించిగా, వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి 550 గ్రాముల గంజాయి ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి విలువా ఇరవై వెలా రుపాయల వరకూ ఉంటుందని అన్నారు. ఈ గంజాయిని నిర్మల్ నుండీ మెట్ పల్లి కి తీసుకు వస్తుండగా వారిని పట్టుకున్నట్లుతెలిపారు. నిందితులను ఎమ్అర్ఓ అకుల శేకర్ మరియు ఇద్దరూ విఅర్ఏ ల సమక్షంలో పంచనామా చేసి కేసు నమోదు చేశమని, నిందితుల నుండి ఒక ద్విచక్ర వాహనం ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ. చిరంజవి, ఏఎస్ఐ ప్రకాష్,పిసిలు సునీల్, మల్లేష్, జలేందర్ పాల్గొన్నారు.

## ముగిసిన ప్రజా పాలన

**-హుజురాబాద్ లో 12318 దరఖాస్తులు**

**సూర్య హుజురాబాద్**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం శనివారంతో ముగిసింది. గత నెల 30 నుండి నేటి వరకు నిర్వహించిన ప్రజా పాలనలో హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 30 వార్డులలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలలో మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, గృహజ్యోతి, చేయూత పథకాలు ఆరు గ్యారెంటీ ల కోసం 9823 దరఖాస్తులు రాగా, నూతన రేషన్ కార్డుల కోసం 2496 దరఖాస్తులు వచ్చాయని మున్సిపల్ కమిషనర్ ఎస్ సమ్మయ్య తెలిపారు. వారం రోజులపాటు అన్ని వార్డులలో ఉదయం సాయంత్రం రెండు విడతలుగా ప్రత్యేక కౌంటర్లు పెట్టి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించిన బల్దియా చైర్పర్సన్, వైస్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్లు, ప్రత్యేక అధికారులు, ఇతర శాఖల అధికారులు, పురపాలక సంఘం వార్డు ప్రత్యేక అధికారులు, సిబ్బంది సహకరించారని ఆయన అన్నారు .

## శబరి యాత్ర చేపట్టిన అయ్యప్ప దీక్షాపరులకు అన్న ప్రసాదం చేసిన కరీంనగర్ వాసి

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అయ్యప్ప సేవా సమితి గురు స్వామి రాజు ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రంలో కొలువుదీరిన అయ్యప్ప స్వామి దర్శనానికి దాదాపు 45 మంది స్వాములు శనివారం బయలుదేరగా వారికి కరీంనగర్ వాసి అయిన ప్రతాపరెడ్డి గత పది సంవత్సరాలుగా తన వంతు సహకారంగా అన్న ప్రసాదం అలాగే వాటర్ బాటిల్ సరపర చేసి అయ్యప్ప స్వాములకు చేదోడువాదాడుగా నిలిచాడు సహకరించిన ప్రతాపరెడ్డికి అయ్యప్ప కటాక్షాలు కలగాలని తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు రాజు రవీందర్ దేవుడు మల్లేశం షిరిడి మల్లేశం లింగాల రాజయ్య మర్త మల్లేశం నాతో పాటు అయ్యప్ప దీక్షాపరులు ఉన్నారు.